ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -09 పేజీలు - 08 వెల - 06/- సోమవారం 21 ఏప్రిల్ 2025

## తెలుగుజాతి అభ్యున్నతికి
# పునరంకితమవుతా

### జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన అందరికీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

- 2047నాటికి ప్రపంచంలోనే శక్తిమంతంగా ఉండాలి
- రాష్ట్రాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలి
- నాటి 'జన్మభూమి'తో సమాజంలో ఎంతో మార్పు
- నేటి పీ-4తో స్వర్ణ కుటుంబాలుగా మార్చే యత్నం
- స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారం
- ప్రజల భవిష్యత్ కలల సాకారానికి నిరంతరం కష్టపడతానని మాటిస్తున్నా




అమరావతి, **ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం.. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలియజేశారు. '75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నాకు ఎప్పుడూ తోడునీడగా ఉండి, ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి సీఎంగా అవకాశం కల్పించిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలుగు సమాజం పురోగతి కోసం అలుపు లేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను' అని ప్రజలకు హామీ ఇచ్చారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారమన్నారు. అందరి సహకారంతో ఆ కలను నిజం చేస్తానని తెలిపారు.



## నేడు భారత పర్యటనకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

- భారత్ లో నాలుగు రోజుల పాటు పర్యటన
- కుటుంబ సమేతంగా భారత్ కు వస్తున్న జేడీ వాన్స్
- సాయంత్రం ప్రధాని మోదీతో చర్చలు
- చర్చల అనంతరం వాన్స్ దంపతులకు విందు ఇవ్వనున్న మోదీ

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేడు (ఏప్రిల్ 21) భారత పర్యటనకు వస్తున్నారు. జేడీ వాన్స్ ఈ పర్యటనకు కుటుంబ సమేతంగా వస్తుండడం విశేషం. జేడీ వాన్స్ అర్ధాంగి ఉష భారత సంతతి మహిళ అని తెలిసిందే. జేడీ వాన్స్ సోమవారం నాడు ఢిల్లీలోని పాలం ఎయిర్ పోర్టులో దిగనున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం పలికేందుకు భారత వర్గాలు సిద్ధమవుతున్నాయి. మిగతాది 2లో...

## కొత్త సిలబస్ తోనే డీఎస్సీ పరీక్షలు

ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల
16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్
పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్న మంత్రి లోకేశ్
ఈ మేరకు 'ఎక్స్' వేదికగా నారా లోకేశ్ పోస్ట్



అమరావతి, **ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::**
ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసిందని మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ మేరకు నోటిఫికేషన్ షెడ్యూల్‌ను కూడా ఆయన పంచుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు. దరఖాస్తు పోర్టల్స్ (https:// cse.ap.gov.in, https:// apdsc.apcfss.in)తో పాటు సజావుగా దరఖాస్తు ప్రక్రియ కోసం ఒక వీడియోను షేర్ చేశారు. ఈ సందర్భంగా ఆశావహులందరికీ మంత్రి లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, పరీక్షా షెడ్యూల్, సిలబస్, టీచర్ పోస్టుల వివరాలు, సంబంధిత జీఓలు, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఇవాళ ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంచినట్లు డైరెక్టర్ విజయరామరాజు వెల్లడించారు.

## హైదరాబాద్‌లో
# ఎకో టౌన్..

### జపాన్ సంస్థలతో తెలంగాణ సర్కారు ఒప్పందం

- జపాన్‌లోని కిటాక్యుషు మాదిరిగా భాగ్యనగరం
- భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం
- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: రేవంత్
- కిటాక్యుషు నగరాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి
- హైదరాబాద్‌లో జపనీస్ పాఠశాల ఏర్పాటు యోచన

హైదరాబాద్, **ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::** హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తం చేశారు. సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదని, అవసరమని అన్నారు. మిగతాది 2లో...



## త్వరలో ఆర్‌టీసీలో 3,038 ఉద్యోగాల భర్తీ

: మంత్రి పొన్నం



హైదరాబాద్, **ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::**టీజీఆర్‌టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అతి త్వరలోనే 3,038 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వీటిలో డ్రైవర్-2,000, శ్రామిక్స్-743, డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్)-114, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్)-84, డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్-25, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్)-23, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్-15, సెక్షన్ ఆఫీసర్ (సివిల్)-11, మెడికల్ ఆఫీసర్ (జనరల్)-07, మెడికల్ ఆఫీసర్ (స్పెషలిస్ట్)-07, అకౌంట్స్ ఆఫీసర్-06 పోస్టులు ఉన్నాయని మంత్రి తెలిపారు.

# ఉప ఎన్నికలొస్తున్నాయ్

- ఈ ఏడాదే జరగనున్న పోరు పార్టీ శ్రేణులంతాసిద్ధంగా ఉండాలి
- ఓటర్లు కాంగ్రెస్‌ను గెలిపించితినే అన్నంలో మన్ను పోసుకున్నారు
- సిఎం మాటలన్నీ బోగస్ కెసిఆర్ గెలుపు చారిత్రక అవసరం : కెటిఆర్



హైదరాబాద్ **ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ :::** రాష్ట్రంలో ఈ ఏడాదిలోనే ఉప ఎన్నికలు వస్తాయని, అందరూ సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు ఖాయం అని పేర్కొన్నారు. త్వరలో జరిగే రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో పటోళ్ల కార్తీక్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి కెటిఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మిగతాది 2లో...

## బీజేపీ విధానాలపై
# కాంగ్రెస్ పోరు

దేశవ్యాప్తంగా అధికార ప్రతినిధుల నియామకం
తెలంగాణకు రణదీప్ సింగ్ సూర్జేవాలా
ఏపీకి ఠాకూర్, సాల్మాన్ సోజ్..
కేరళకు కొప్పుల రాజు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 :
దేశవ్యాప్తంగా బీజేపీ విధానాలపై కాంగ్రెస్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. తొలివిడతలో మీడియా సమావేశాల ద్వారా బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలు ఎండగట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆదివారం రాత్రి అన్ని రాష్ట్రాలకు 57 మంది అధికార ప్రతినిధులను ప్రకటించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. విజయవాడ-వారాణసీ, కాశ్మీర్-తిరువనంతపురం వరకు స్వాతంత్ర్య పోరాట సజీవ స్మారక చిహ్నాన్ని ధ్వంసం చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ స్పష్టం చేసింది. సోమవారం నుంచి గురువారం(ఈనెల 24) వరకు దేశంలోని 57 నగరాల్లో మీడియా సమావేశాలను నిర్వహించేలా.. తాజాగా ప్రకటించిన అధికార ప్రతినిధులను ఆదేశించింది. మిగతాది 2లో...

## తిరుమలలో విశాఖ శారదాపీఠం మఠానికి టీటీడీ నోటీసులు

తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు
గోగర్భం వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు
15 రోజుల్లో మఠం ఖాళీ చేసి భవనం అప్పగించాలంటూ టీటీడీ నోటీసులు



2లో

## తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితమవుతా

(మొదటి పేజీ తరువాయి)
'ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే నా తపన, 'థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుకుందాం. సమాజంలో అసమానతలు పోవాలి. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజమే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన జన్మభూమి సమాజంలో ఎంతో మార్పు తెచ్చింది. ఈసారి తీసుకొచ్చిన పీ4 రాష్ట్రంలోని పేద కుటుంబాలను స్వర్ణ కుటుంబాలుగా చేయాలన్నది నా ప్రయత్నం. వ్యక్తి శ్రేయస్సే.. సమాజ శ్రేయస్సుగా నేను భావిస్తాను. జనం మన బలం. జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణం. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందు వరుసలో ఉన్నాం. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతోపాటు అందరూ ఇందులో భాగస్వాములవ్వాలని ఆహ్వానిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## నేడుభారత పర్యటనకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

(మొదటి పేజీ తరువాయి)
జేడీ వాన్స్ కు కేంద్ర కేబినెట్ సీనియర్ మంత్రి స్వాగతం పలుకుతారని తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన భారత్ లో నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆయన భారత్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జేడీ వాన్స్ కుటుంబం భారత్ లో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనుంది. రేపు జేడీ వాన్స్ ఢిల్లీలోని స్వామినారాయణ్ అక్షర్ ధామ్ ఆలయాన్ని సందర్శించనున్నారు. దేశ రాజధానిలోని పలు చేనేత ఉత్పత్తుల దుకాణాలను సందర్శించనున్నారు. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు వాన్స్ ప్రధాని మోదీ నివాసానికి చేరుకోనున్నారు. అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీతో చర్చలు జరపనున్నారు. చర్చలు ముగిసిన అనంతరం జేడీ వాన్స్-ఉష దంపతులకు మోదీ విందు ఇవ్వనున్నారు. వాన్స్ దంపతులు ఎల్లుండి (ఏప్రిల్ 22) జైపూర్ లోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ఈ నెల 23న ప్రఖ్యాత తాజ్ మహల్ ను సందర్శించనున్నారు.

## బీజేపీ విధానాలపై కాంగ్రెస్ పోరు

**(మొదటి పేజీ తరువాయి)** తెలంగాణకు కాంగ్రెస్ సీనియర్ నేత రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా, ఆంధ్రప్రదేశ్‌కు సీనియర్ నేతలు మాణిక్కంఠాకూర్, సాల్మాన్ సోజ్, కేరళకు కొప్పుల రాజును నియమించింది. ఏపీ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఝూర?ండ్, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలకు రెండు కంటే ఎక్కువ మంది నేతలను ఎంపిక చేసింది. వీరంతా నాలుగు రోజుల పాటు ఆయా రాష్ట్రాల్లో మీడియా సమావేశాల ద్వారా బీజేపీ తీరును ఎండగట్టనున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై దర్యాప్తు సంస్థల కేసులపైనా నిజాలను ప్రజలకు వివరించాలని అధికార ప్రతినిధులకు సూచించింది.

## ఏపీ మెగా డీఎస్సీ షెడ్యూల్ ఇలా..

నేటి నుంచి మే 15 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, ఫీజుల చెల్లింపు
మే 30 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షల నిర్వహణ
పరీక్షలన్నీ పూర్తయిన తర్వాత రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల
ఆ తర్వాత వారం రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ
ఆ తర్వాత ఏడు రోజులకు ఫైనల్ 'కీ' విడుదల
అనంతరం వారం రోజులకు మెరిట్ జాబితా రిలీజ్

## తిరుమలలో విశాఖ శారదాపీఠం మఠానికి టీటీడీ నోటీసులు

అమరావతి, **ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::**
సుప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా, తిరుమలలోని విశాఖ శారదా పీఠం మఠానికి టీటీడీ నోటీసులు ఇచ్చింది. 15 రోజుల్లో మఠం ఖాళీ చేసి, భవనాన్ని టీటీడీకి అప్పగించాలని అధికారులు స్పష్టం చేశారు. బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక తిరుమల కొండపై అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించారు. గోగర్భం డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్టు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం మఠం నిర్మించినట్టు నివేదికలో పేర్కొన్నారు. నివేదిక ఆధారంగా, భవనం లీజు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయించింది. గతంలో టీటీడీ షోకాజ్ నోటీసులపై శారదాపీఠం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే, కోర్టు టీటీడీ బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది.

## అత్యున్నత స్థానానికి అశోక్ గజపతి.. త్వరలోనే ప్రకటన

అమరావతి, **ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::**



కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజుకు కీలక పదవి దక్కబోతోందని ప్రచారం జరుగుతోంది. టీడీపీ అధిష్టానం కూడా ఆయనకు సముచిత స్థానం కల్పించాలని భావిస్తోంది. పార్టీలో చంద్రబాబు సహచరుడిగా సుదీర్ఘ కాలం కొనసాగిన అశోక్ గజపతిరాజు ప్రస్తుతం రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రత్యక్ష రాజకీయాల నుంచి స్వచ్ఛందంగా వైదొలగిన ఆయనకు సమున్నత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చాలాకాలంగా ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైందని, త్వరలోనే అశోక్ గజపతికి అత్యున్నత స్థానం దక్కబోతోందని ప్రచారం జరుగుతోంది.%విజయనగరం జిల్లాకు చెందిన అశోక్ గజపతిరాజు ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటే 1978లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలి నుంచి కాంగ్రెస్ వ్యతిరేక భావజాలం ఉన్న ఈ విజయనగరం మహారాజు.. 1983లో టీడీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరారు. పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాం నుంచి అశోక్ పార్టీకి నమ్మకమైన నేతగా కొనసాగుతున్నారు. 1983 నుంచి 2009 వరకు మధ్యలో ఒకసారి తప్ప మిగిలిన అన్ని ఎన్నికల్లో విజయనగరం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన అశోక్ గజపతిరాజు టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి మంత్రిగా పనిచేశారు.టీడీపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాత నెంబర్ టు స్థానంలో కొనసాగినా, అధిష్టానానికి నమ్మకస్తుడిగా, పార్టీకి పూర్తి విధేయుతతో పనిచేయడం అశోక్ గజపతి రాజు నైజం. అంతేకాకుండా వేల కోట్ల ఆస్తులను ప్రజలకు దానం చేసి రాజవంశీయుడిగా అశోక్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అవినీతి మరక అంటని ఏకైక నాయకుడిగా అశోక్ స్థానం సుస్థిరమంటారు. అదేసమయంలో 2014-18 మధ్య కేంద్ర పౌర విమానయాన మంత్రిగా పనిచేసి ప్రధాని మోదీ వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, నిబద్ధత, నిజాయితీ వంటి అదనపు అర్హతలతో అశోక్ ను ప్రధాని మోదీ గౌరవిస్తారని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో టీడీపీ నుంచి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# హైదరాబాద్‌లో ఎకో టౌన్..

(మొదటి పేజీ తరువాయి)
ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితోపాటు పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జపాన్ పర్యటనలో భాగంగా సీఎం నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఆదివారం పర్యావరణహిత కిటాక్యుషు నగరాన్ని సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకోనుంది. కాగా, కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టేకుచితో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర నమూనాలు, నదుల పునరుజ్జీవ విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్సీ, నిప్పాన్ స్టీల్ ఇంజనీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హోల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ మేరకు సీఎం సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్‌పై తెలంగాణ ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యుషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు.

పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితోపాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా హైదరాబాద్- కిటాక్యుషు నగరాల మధ్య విమాన ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయాలనే అంశం చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాష పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువశక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కల్పిస్తే.. అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవ ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కాసారంగా ఉన్న ఈ నది.. పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. అంతకుముందు సీఎం రేవంత్ బృందానికి కిటాక్యుషులో స్థానిక సంప్రదాయ రీతిలో స్వాగతం లభించింది.

జల్.. జంగిల్.. జమీన్ అంటూ హక్కుల కోసం పోరాడి, అసువులు బాసిన అడవి బిడ్డలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. వారి పోరాటం సదా స్ఫూర్తిదాయకమన్నారు. ఇంద్రవెల్లి అమరుల సంస్మరణ దినం సందర్భంగా ఆయన ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "నాలుగు దశాబ్దాల నిర్బంధం బద్దలైంది. ఇంద్రవెల్లి స్వేచ్ఛగా రెక్కలు విప్పుకొంది. నాకు అండగా నిలిచి.. ఇంద్రవెల్లి కొండల్లో దండోరా మోగించిన ఆదివాసీలకు అన్నగా, ఆత్మీయులకు దన్నుగా తీసుకున్న నిర్ణయం స్వేచ్ఛ" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# ఉప ఎన్నికలొస్తున్నాయ్

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నేత పటోళ్ల కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు అని, తెలంగాణ సమాజానికి మళ్లీ కెసిఆర్‌ను సిఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంద వ్యాఖ్యానించారు. పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కెసిఆర్ పరుగులు పెట్టించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోవడంతో పార్టీకి జరిగిన నష్టం కంటే తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఎన్‌టిఆర్ పెట్టిన టిడిపి, కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీలు మాత్రమే తెలుగు రాష్ట్రాల్లో నిలబడ్డాయని చెప్పారు. మతం పిచ్చి లేపుడు తప్ప బిజెపి చేసింది ఏం లేదని, బడే భాయ్ మోదీ నాయకత్వంలో దేశం%ా% చోటే భాయ్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వెనక్కిపోతుందని విమర్శించారు. మోదీ తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు అని, ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా మోదీ ఇవ్వలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ మాయమాటలకు వివిధ వర్గాల ప్రజలు మోసపోయారుకాంగ్రెస్ చెప్పిన మాయమాటలకు రాష్ట్రంలో ఆడబిడ్డలు, రైతులు,వృద్ధులు మోసపోయారని కెటిఆర్ అన్నారు. అశోక్ నగర్ వచ్చి రాహుల్ గాంధీ ఫోజులు కొట్టి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటే యువత మోసపోయిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కను ఎవరూ నమ్మడం లేదని ఖర్గే,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, సిద్ధ రామయ్య, సోనియాగాంధీని పిలిచి హామీలు ఇప్పించారని విమర్శించారు. కాంగ్రెస్‌ను గెలిపించి తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలన్నీ బోగస్ అని, 6 గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా క్షీణించిందని పేర్కొన్నారు.

ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోలేదని ఆరోపించారు. కానీ హైడ్రా పేరుతో పేదల ఇండ్లు మాత్రం కూల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సిఎం కాగానే ఎయిర్ పోర్టుకు మెట్రోను రద్దు చేశారని మండిపడ్డారు. తన భూములు ఉన్నాయని రేవంత్ రెడ్డి ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు చేశారు అంట అని పేర్కొన్నారు. రాజేంద్ర నగర్‌లో తనకు భూములు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, తనకు ఎక్కడ భూములు ఉన్నాయో వారు చూపించాలని అడిగారు. ఇచ్చిన హామీలకు పైసలు లేవంట,కానీ మూసీకి మాత్రం లక్ష కోట్లు ఖర్చు చేస్తారటా అని మండిపడ్డారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. ఇప్పుడు ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటున్నారు.. మూసీకి లక్షన్నర కోట్లు ఖర్చు పెడతానని రేవంత్ రెడ్డి అంటున్నారని విమర్శించారు. ఫిబ్రవరి నెలలో 31 ఉండదని ఎంత నిజమో, రేవంత్ రెడ్డి మాటలు కూడ అంతే అని ఎద్దేవా చేశారు.
మంచి పనులను బిఆర్ఎస్ ఎప్పుడూ అడ్డుకోలేదు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కెటిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రిగా చంద్రబాబు మంచి పనులు చేశారని అన్నారు. చంద్రబాబు తీసుకొచ్చిన హైటెక్ సిటీ సహా.. ఐటీ అభివృద్ధిని తాము కొనసాగించామని చెప్పారు. వైఎస్ ఆరోగ్యశ్రీ అనే మంచి పథకం పెట్టారని అసెంబ్లీలో కెసిఆర్ అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంచి పనులను బిఆర్ఎస్ ఎప్పుడూ అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కెసిఆర్ ఆనవాళ్ళను చెరిపేస్తానంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 27న ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేయాలని చెప్పారు. నియోజకవర్గాల్లో జెండా దిమ్మెలకు గులాబీ రంగు వేసుకోవాలని, దిమ్మె లేకపోతే గుంపు మేస్త్రీతో కొత్తవి కట్టుకోవాలని తెలిపారు. గుంపు మేస్త్రి అంటే కట్టేటోడు అని, రేవంత్‌రెడ్డి కూలగొట్టే గుంపు మేస్త్రీ అని పేర్కొన్నారు. మూసీ పేరుతో ఇళ్ళు కూలగొడుతుంటే అడ్డుకున్నది గులాబీ జెండా.. లగచర్ల గిరిజన రైతుల కోసం పోరాటం చేసింది గులాబీ జెండా అని చెప్పారు. తెలంగాణ ప్రజలకు రక్షణ కవచం గులాబి జెండా అని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండేది బిఆర్ఎస్‌నే అని పేర్కొన్నారు.బిజెపి, కాంగ్రెస్ పార్టీ కలిసి బిఆర్ఎస్‌ను లేకుండా చెయ్యాలని కంకణం కట్టుకున్నాయని ఆరోపించారు. ఈనెల 27 బహిరంగ సభతో కాంగ్రెస్,బిజెపి పార్టీల గుండెలు జారాలని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

## వైసీపీ తొలి పీఏసీ...

# సంచలన నిర్ణయాల దిశగా !

అమరావతి, **ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::**
వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ (పీఏసీ) కీలక సమావేశం ఈ నెల 22న తాడేపల్లి వైసీపీ ప్రధాన కార్యాలయంలో జరగనుంది. పీఏసీని పునర్ వ్యవస్థీకరించిన తరువాత జరిగే మొదటి సమావేశం ఇదే కావడంతో ఆసక్తి నెలకొంది. పాత వారిని చాలా మందిని పీఏసీ నుంచి తప్పించారు. అలాగే సీనియర్లను కొత్త వారిని తెచ్చి చోటు కల్పించారు. %ాశ్రీఖఎఖఅఎబ్వ / ాశ్ఖఎవఎ: 1.01% ఖీబశ్రీశ్రీంఎతీవవఅ% మొత్తం 33 మందితో పీఏసీని ఇటీవల వైసీపీ అధినేత జగన్ ఏర్పాటు చేశారు. ఈ పీఏసీకి కన్వీనర్ అన్న పోస్టుని కూడా క్రియేట్ చేసి దానికి సీనియర్ నేత సజ్జల రామక్రిష్ణారెడ్డిని నియమించారు. ఇదిలా ఉంటే జగన్ అధ్యక్షతన 22న జరిగే పీఏసీలో చర్చించే అంశాల మీద ఇపుడు అంతా ఆలోచిస్తున్నారు. వైసీపీకి పీఏసీ అన్నది కొత్త కాదు, పార్టీ ప్రారంభించిన కొత్తలోనే దానిని ఏర్పాటు చేశారు. పార్టీలో అత్యున్నత విధాయక నిర్ణయ మండలిగా పేర్కొన్నారు. అయితే పీఏసీలో చాలా మంది సీనియర్లకు స్థానం ఇచ్చినప్పటికీ ఎక్కువగా సమావేశాలు గతంలో జరిగినవి లేవు అని ప్రచారంలో ఉంది. ఇక వైసీపీ అధికారంలో ఉన్న అయిదేళ్ళు పార్టీ గురించి పెద్దగా ఆలోచించినదీ లేదని చెప్పుకున్నారు. ఇపుడు ఎన్నికల్లో ఓటమి తరువాత భారీ ఎత్తున రిపేర్లు చేస్తున్నారు. అందులో భాగంగా పీఏసీలోనూ భారీ మార్పులు చేశారు. పనిచేసే వారే పీఏసీలో ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ మార్పులు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటిదాకా వివిధ జిల్లాల అధ్యక్షులతో



రీజనల్ కో ఆర్డినేటర్లతో సమావేశాలను జగన్ నిర్వహించారు. అదే సమయంలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులతో మీటింగ్స్ పెట్టారు. కానీ పార్టీకి గుండె కాయ లాంటి పీఏసీ మీటింగ్ ఓటమి తరువాత ఫస్ట్ టైం నిర్వహిస్తున్నారు. మరి ఈ మీటింగులో సంచలన నిర్ణయాలు తీసుకుంటారా అన్న చర్చ సాగుతోంది. ఏపీలో కూటమి పాలన మరో నెలన్నరలో ఏడాది పూర్తి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద ఏ విధంగా పోరాటం చేయాలన్నది ప్రత్యేకంగా చర్చిస్తారు అని అంటున్నారు. అలాగే ఏపీలో అమరావతి రాజధాని పునర్నిర్మాణం పనులు త్వరలో మొదలవుతున్నాయి. అలాగే పోలవరం ప్రాజెక్ట్ ఎత్తుని తగ్గించారని వైసీపీ ఆరోపిస్తోంది. వక్ఫ్ సవరణ చట్టం మీద సుప్రీం కోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. ఇక కేంద్రంలో ఎన్డీయేతో రాజకీయ సంబంధాలు మీద చర్చ ఉంటుందా అన్నది కూడా ఆలోచిస్తున్నారు. అదే విధంగా జగన్ జనంలోకి ఎపుడు రావాలి ఏమిటి అన్నది కూడా చర్చిస్తారు అని అంటున్నారు. ఇక కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మీద వైసీపీ మార్క్ విశ్లేషణ ఉంటుందని చెబుతున్నారు. అలాగే కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని అమలు చేశారు ఎన్ని చేయలేదు అన్న దాని మీద కూడా చర్చిస్తారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే కనుక వైసీపీ ప్రతిపక్ష పాత్ర ఎలా పోషించాలన్న దాని మీద కీలక నిర్ణయాలు ఈ భేటీలో తీసుకుంటారు అని అంటున్నారు. మొత్తానికి జగన్ పార్టీ వ్యవహారాల మీద పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టి పీఏసీ భేటీని నిర్వహిస్తున్నారు. సంచలన నిర్ణయాలు ఈ మీటింగ్ ద్వారా వస్తాయని అంటున్నారు. చూడాలి మరి ఏ రకమైన ప్రకటనలు వస్తాయో.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి ,చెడు నడవడిక కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



**కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్)**

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలు ఉంటే వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, నిర్దేశిత గడువులోపు పరిష్కారం పొందవచ్చని కమిషనర్ సూచించారు.







### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా

## లాడ్జిలలో పోలీసుల దాడులు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20)**





కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి కర్నూలు జిల్లా పోలీసులు బృందాలుగా ఏర్పడి జిల్లాలోని లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలకు వచ్చే వ్యక్తులకు సంబంధించి సరైన గుర్తింపు కార్డులు తీసుకోవాలని, వారి సంబంధించిన అన్ని వివరాలు నమోదు చేయాలని పోలీసు అధికారులు లాడ్జీల నిర్వహకులకు సూచించారు.కొత్తగా ఎవరైనా వస్తే వారికీ సంబంధించిన పూర్తి వివరాలు తీసుకోని రూమ్స్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి. సి. కెమెరా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.అనుమానస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు లాడ్జి లను పోలీసులు సోదా చేసి అక్కడ నివసిస్తున్న వారి వివరాలు తెలుసుకొని , అనుమానం వ్యక్త పరిచిన వారి వివరాలు నమోదు చేసుకున్నారు.

## నడకలో తేడాలు – గుండె లయకు సూచికలు

**కర్నూలుఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్)**



గుండె జబ్బులలో అకస్మాత్తుగా చనిపోయే వారిలో చాలా మటుకు ఆరిత్మీయ అనగా సడన్గా గుండె వేగం పెరిగి చనిపోయే వాళ్ళు ఎక్కువగా ఉంటారు.. గుండె వేగంగా కొట్టుకొనే విషయంలో ఏట్రియల్ అరిత్మియా అనగా ఏట్రియల్ ఫిబ్రలేషన్ అనేది కామన్ గా వస్తది.. మనకు మామూలుగా ఉండే 70 నుంచి 80 వరకు కొట్టుకుంటూ ఉంటే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వచ్చిన వారిలో సడన్గా హార్ట్ రేట్ 180-200 వరకు పెరగవచ్చు.. %వాఋ% అనేది కూడా వస్తే గుండె వేగం పెరిగిపోయి కళ్ళు తిరిగి కింద పడిపోతాము..హార్ట్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, క్రమం తప్పకుండా బ్రిస్క్ వాకింగ్ అంటే చురుకైన వేగంతో (గంటకు 3-4 మైళ్ళు) నడవడం వల్ల భవిష్యత్తులో గుండె లయ ఆటంకాలు, అంటే గుండె దడ మరియు ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ఇతర కార్డియాక్ అరిథ్మియాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. నెమ్మదిగా నడిచిన వారితో పోలిస్తే, వేగంగా నడకలో పాల్గొనేవారికి 13.7 సంవత్సరాల ఫాలో-అప్‌లో ఈ గుండె లయ సమస్యలు తక్కువగా ఉన్నాయి అని ఈ అధ్యయనంలో తేలింది..

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ గుండెదడ: నెమ్మదిగా నడిచిన వారితో పోలిస్తే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ అభివృద్ధి చెందే అవకాశం 38% మరియు 46% తక్కువగా ఉంది.

ఇతర కార్డియాక్ అరిథ్మియాలు: నెమ్మదిగా నడిచే వారితో పోలిస్తే బ్రిస్క్ వాకర్లకు ఇతర గుండె లయ సమస్యలు వచ్చే ప్రమాదం వరుసగా 21% మరియు 39% తక్కువగా ఉంది .కావున వీలైతే బ్రిస్క్ వాకింగ్ అనగా చురుకుగా నడవండి..

లేదు మాకు మోకాళ్ళ నొప్పులు ఉన్నాయి వేగంగా నడవలేము అంటారా సరే మామూలు నడకైనా రోజూ ఓ నాలుగు కిలోమీటర్లు ఉదయం గంట సేపు నడవండి..



**డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి**
**-గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు ,ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు**

## డీఎస్సీ పరీక్షకు కనీసం 60- 90 రోజులు సమయం ఇవ్వాలి

### -, జిల్లా అభ్యర్థులంతా ఒకే పేపర్ రాసే లాగా చర్యలు చేపట్టాలి - నగేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, కర్నూలు.

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం 16,347 ఉద్యోగాలకు అనేక ఉద్యమాలు పోరాటాల ఫలితంగా ఈరోజు నోటిఫికేషన్ ఇవ్వడన్నీ డివైఎఫ్ఐ జిల్లా కమిటీగా స్వాగతిస్తున్నాము అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. నోటిఫికేషన్ లో ఉన్న అభ్యంతరాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా డీఎస్సీ అనగానే రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న అన్ని పాఠ్య పుస్తకాలను అధ్యయనం చేయాల్సి ఉంటుంది. చాలా ఎక్కువ సిలబస్ తో కూడుకున్నది కావున ఎంత బాగా చదివిన వారైనా ఒక్కసారైనా పూర్తిస్థాయిలో రివిజన్ చేయాలి అంటే కనీసం 60 నుండి 90 రోజులు సమయం పడుతుందని తెలిపారు. ప్రభుత్వం పది నెలల నుండి నానబెట్టి నానబెట్టి కనీసం ప్రిఫర్ అయ్యే సమయాన్ని ఇవ్వకుండా పరీక్ష నిర్వహించడం ఎంతవరకు





సమంజసం అని ప్రశ్నించారు? అలాగే 2018 డీఎస్సీ పరీక్షలో బాగా చదివిన వారికి కాకుండా కేవలం రెండు రోజులు పరీక్ష రాసిన వారికి మాత్రమే 80 శాతం ఉద్యోగాలు వచ్చాయి. దీనికి ప్రధానమైన కారణం డీఎస్సీ పరీక్షను ఆన్లైన్లో నిర్వహించి నార్మలైజేషన్ చేయడమే అని తెలిపారు. కావున అభ్యర్థులకు ఎవరికి అన్యాయం జరగకుండా ఉండాలి అంటే డీఎస్సీ జిల్లా యూనిట్ గా జరుగుతుంది కాబట్టి ప్రతి జిల్లాకు ఒక రోజును కేటాయించి జిల్లాలోని అభ్యర్థులందరూ ఒకే పరీక్ష పేపర్ రాసే లాగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే గత నోటిఫికేషన్ విడుదల సందర్భంగా అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. ఈ నోటిఫికేషన్ లో దానిపైన పూర్తిస్థాయి స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అనేకమంది నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులు నోటిఫికేషన్ వస్తుందన్న నమ్మకం లేకపోవడం నారా లోకేష్ స్వయానా ఎవరు ఇబ్బంది పడవద్దు నోటిఫికేషన్ తర్వాత కనీసం 90 రోజులు సమయం ఇస్తామని తెలియజేశారు. ప్రభుత్వం ఇస్తున్న డీఎస్సీ కోచింగ్ పూర్తి కావడానికి కూడా సమయం పడుతుంది కాబట్టి ప్రభుత్వం డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ ను కనీసం 60 రోజుల నుండి 90 రోజుల కు పెంచాలని అలాగే అభ్యర్థులు ఎవరూ నష్టపోకుండా ఆఫ్ లైన్ పరీక్ష లేదా ఆన్లైన్ అయితే జిల్లా అభ్యర్థులంతా ఒకే పేపర్ రాసి లాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అభ్యర్థులతో కలిసి ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు





**మహానంది ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్):**



మహానంది మండలం గోపవరం గ్రామం టిడిపి నాయకుల ఆధ్వర్యాన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని గోపవరం గ్రామ సమీపాన ఎస్టీ ఆన్స్ మనోవికాస్ కేంద్రం (దివ్యాంగ వయోజన వసతి గృహం) నందు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేంద్రంలోని పిల్లలందరితో కలిసి కేక్ కటింగ్ చేసి ముఖ్యమంత్రికు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అతిస్థిమితం లేని పిల్లలతో ఇలా ఏపీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంచ్ పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ చింతం క్రాంతి కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు నంది రెడ్డి, గని చిన్న రంగస్వామి, కాశేటి శ్రీను, పాశం రాముడు, కోళ్ల మంది కురుపానందం, ఎంపీటీసీ రాఘవేంద్ర, విద్యాకమిటీ చైర్మన్ నిరంజన్, టీడీపీ అభిమానులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డి ఈ డి సప్లిమెంటరీ పరీక్షలు త్వరగా నిర్వహించాలి

**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20( రిపబ్లిక్ న్యూస్) :**

2015- 2017, 2016-2018, 2018-2020 డి ఈ డి బ్యాచ్ పరీక్షల తప్పిన విద్యార్థుల భవిష్యత్తు కోసం త్వరగా నిర్వహించాలని డీఈడీ విద్యార్థులు కోరుతున్నారు.

మెగాడిఎస్సి ప్రకటించిన నేపథ్యంలో 2018 - 2020 డి ఈ డి బ్యాచ్ కి చెందిన ఒక సబ్జెక్టు లేక రెండు సబ్జెక్టులు పరీక్ష తప్పిన విద్యార్థులు కు పరీక్షలు పెట్టాలని తక్షణమే మాకు న్యాయం చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కోరుకుంటున్నారు. డీఎస్సీ కోసం ఎన్నాళ్లనుంచో ఎదురుచూస్తున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఒకటి లేదా రెండు సబ్జెక్టులో పరీక్షలు తప్పిన ఎంతోమంది డీఈడీ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు అని ఎదురుచూస్తున్నారు .మా ఆవేదనను ఎవరు పట్టించుకోవటం లేదని తక్షణమే దీనిపైన విద్యాశాఖ మంత్రి స్పందించాలని న్యాయం చేయాలని విద్యార్థులు కలెక్టర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు

### అభివృద్ధి ప్రదాత, సంపద సృష్టికర్త అలుపెరగని పోరాట యోధుడు

## జనం మెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు

### శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

అలుపెరగని పోరాట యోధుడు, అభివృద్ధి ప్రదాత, సంపద సృష్టికర్త, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చగల ఏకైక నాయకుడు, జనం మెచ్చిన నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు 75 వ వజ్రోత్సవ జన్మదిన వేడుకలు కాకినాడ సిటీ నియోజకవర్గం నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి డివిజన్ నందు చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ముందుగా కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొండబాబు చేతులు మీదుగా కేక్ కట్ చేసి శాసనమండలి మాజీ సభ్యులు చిక్కాల రామచంద్రరావుకు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ కు అందజేశారు. అనంతరం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డాక్టర్ కొండమూడి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి వద్ద నందమూరి తారక రామారావు బసవతారకం బస్సు సెంటర్ నందు పేదలకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బలుసు సాంబమూర్తి స్కూల్ నందు పలు రకాల పళ్ళు



పంచి, దుమ్ములపేట తారకరామ నగర్ నందు వృద్ధులకు దుప్పట్లు, చీరలు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, విజన్ కలిగిన నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారని, ప్రతి క్షణం ప్రజాక్షేమం, ప్రతి ఆలోచన అభివృద్ధి మంత్రంతో దూసుకుపోతున్న విజనరీ లీడర్ చంద్రబాబు గారిని, 75 ఏళ్ళ వయసులో ఆయన ఉత్సాహం నేటి యువతకు, నేతలకు ఆదర్శప్రాయం, అనుసరణీయనీ, అలుపెరగని పోరాటం ఆయన నైజమని, క్రమశిక్షణ, కఠోర శ్రమ ఆయన తత్వమని అభివృద్ధికి అసలైన బ్రాండ్ అంబాసిడర్ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, సుధీర్ఘ రాజకీయ చరిత్ర, అసామాన్య పాలనానుభవం కలగలిసిన మహోన్నత వ్యక్తిత్వం చంద్రబాబు నాయుడు సొంతమని కొనియాడారు.శాసనమండలి మాజీ సభ్యులు సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా అలుపెరుగని కృషి చేసిన శ్రామికుడు రాజకీయ



నాయకులకు నిరంతర స్ఫూర్తి ప్రధాత తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, చంద్రబాబు అంటే వ్యక్తి కాదు ఒక శక్తి అని, రాజధాని అమరావతి, ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలు విజన్ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోనే సాధ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, సుంకర తిరుమల్ కుమార్, పెంకే శ్రీనివాస్ బాబా, ఎంఏ తాజుద్దీన్, బోనేపల్లి శ్రీనివాస్, కొల్లాబత్తుల అప్పారావు, వాసిరెడ్డి ఏసుదాసు, తుమ్మల సునీత రమేష్, ఓమ్మి బాలాజీ, బచ్చు శేఖర్, గదులు సాయిబాబా, %ూఖ% రహీమ్, %వీణ% ఖాన్, మల్లాడి గంగాధరం, చింతలపూడి రవి, చింతా పేరాజు, మూగు రాజు, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, ఎరిపిల్లి రాము, నులుకుర్తి మోహన్, వాసంశెట్టి చిట్టప్ప, బంగారు సత్యనారాయణ, చోడిపిల్లి సతీష్, పొంగా బుజ్జి, పిర్ల లక్ష్మీ ప్రసన్న, రాణి, వీరంరెడ్డి వెంకటలక్ష్మి శ్రీనివాస్, బత్తుల భవాని, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో ఘనంగా సీ.ఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

### .కేక్ కట్ చేసి, చంద్రబాబు కి బర్త్ డే విషెస్ తెలిపిన ఎం.పి

### ..పట్టణ నిరాశ్రయుల మహిళా గృహంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన ఎం.పి





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్):**

కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి... వేడుకల్లో భాగంగా కేక్ చేసిన ఎం.పి నాగరాజు, చంద్రబాబు కి బర్త్ డే విశేష్ తెలిపారు.. అనంతరం నగరంలోని అశోక్ నగర్ వద్ద ఉన్న పట్టణ నిరాశ్రయుల మహిళా గృహంలో నిత్యావసర సరుకులను ఎం.పి పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీ.ఎం చంద్రబాబు 75 ఏళ్ల వయసులో కూడా నవ యువకుడిలా పని చేస్తున్నారన్నారు.. రాష్ట్రాభివృద్దే చంద్రబాబు ధ్యాస, శ్వాస, ఆశ అని అన్నారు.. ఇక నిరాశ్రయుల గృహంలో ప్రతి రోజు భోజనం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్న ఎం.పి.. రాష్ట్రంలోని పేద ప్రజలను దనికులను చేసేందుకు పీ ఫోర్ పాలసీని తీసుకొచ్చారన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకట రాముడు , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఘనంగ సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**పాణ్యం: ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్):** గౌరవ ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కల్లూరు అర్బన్ నంద్యాల చెక్ పోస్ట్ సర్కిల్ నందు మంచి నీటి చలివేంద్రంకేంద్రాన్ని ప్రారంభించి,కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొని అనంతరం గుత్తి పెట్రోల్ బంకు నందు టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని వార్డ్ నాయకులు ఏర్పాటు చేసి టీడీపీ.శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు శరీన్ నగర్ వైఏస్సార్ సర్కిల్ నందు చంద్రబాబు గారి జన్మదిన వేడుకల్లో పాల్గొని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ నందు పిల్లల అనాధ శరణాలయం లో అన్నదాన కార్యక్రమం ఎర్పాటు చేసిన పాణ్యం శాసన సభ్యురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ప్రసంగించారు .ఈ కార్యక్రమం లో పాణ్యంనియోజకవర్గం యువ నాయకులు జనార్దన్ రెడ్డి గారు మరియు కల్లూరు అర్బన్ నాయకులు,వార్డ్ ముఖ్య నాయకులు టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్వీని విక్టోరియాకి ఎమ్మెల్సీ సత్కారం.

**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**



తన స్వమధుర సువార్త గీతాలపనతో 10లక్షల మంది అభిమానుల చేరుకున్న సందర్భంగా సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు కుమార్తె క్వీనీ విక్టోరియా సోషల్ మీడియా ద్వారా క్రైస్తవ పాటలు పాడి అతి తక్కువ సమయంతో పది లక్షల మంది అభిమానుల చేరుకున్న సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం చేతులమీదుగా చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, సేఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, ప్రముఖ న్యాయవాది డేవిడ్ శ్యామ్, ఏపీఎస్పీ ఏఓ అనిల్ జాన్సన్,మిరాకిల్ ఇంజనీరింగ్ సి.ఇ.ఓ డాక్టర్ చిట్టూరి డేవిడ్ రాజు, రాయుడు నాగేశ్వర రావు,ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్,అనిల్ జాన్సన్, సంఘ పెద్ద దూది పాల్ శ్రీనివాస్, జనసేన నాయకులు రాయవరపు శ్రీను,వారా వీర వెంకట సత్యనారాయణ, సంఘస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర మృతి పై ఎం.పి బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్)



టీడీపీ తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర గుండెపోటుతో మృతి చెందడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. ఆలూరు లో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు జరువుకుంటూ గుండె పోటుతో మరణించడం బాధాకరమన్నారు.. సురేంద్ర పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని, టీడీపీ ఓ మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు.. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాన్న ఎం.పి , సురేంద్ర కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు...

# 26న నగరపాలక సర్వసభ్య సమావేశం

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్)**



26న శనివారం నగరపాలక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీ.జీ. భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లకు 19 అంశాలతో కూడిన అజెండా ప్రతులను ఇప్పటికే పంపినట్లు ప్రకటనలో కమిషనర్ పేర్కొన్నారు.

# ఒత్తిడి లేని విద్యతో ఉన్నత లక్ష్యాలు : డాక్టర్ దళే మంజీర

## ఘనంగా 'శ్రీ అగస్త్య' గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**(రిపబ్లిక్ న్యూస్) ప్రతినిధికాకినాడ, ఏప్రియల్ 20:** విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించినపుడే ఎటువంటి ఒత్తిడి లేకుండా అనుకున్న లక్ష్యాలకు చేరువ అవుతారని ఎంపిఎస్ హాస్పిటల్ డైరెక్టర్ %ఄ% ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ దళే మంజీర పేర్కొన్నారు. స్థానిక శాంతినగర్లోని శ్రీ అగస్త్య పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ దళే మంజీర మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను చిన్నతనం నుండే మనసులో నింపుకోవడం ద్వారా, వాటి లక్ష్య సాధనకు నిరంతరం పరిశ్రమించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా విద్యార్థులు ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందన్నారు.

శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) మాట్లాడుతూ జిల్లాలో తమ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ అధ్యాపక బృందంతో కాన్సెప్ట్ ఓరియంటేషన్ (సిఓ) విధానంలో బోధన



చేస్తున్నామని తెలిపారు. ఈ సిఓ విధానం వలన విద్యార్థులు ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు వీలవుతుందన్నారు. దీనికి అవసరమైన ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు.అనంతరం జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో భాగంగా 5వ తరగతి పూర్తి చేసిన 28 మంది విద్యార్థులకు అతిథులు పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పద్మజ, లక్ష్మి, శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ డి. శ్రీపల్లవి, జోనల్ ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, సాయి చరణ్, కె.శివశంకర్, పి. లోవప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచింగ్ %ఄ% నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షతన

# ఘనంగా నిర్వహించుకున్న జిల్లా తెలుగు తమ్ముళ్ళు









**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్)**

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గారి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. కార్యక్రమమునకు ముందుగా తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు , నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, కోడుమూరు నియోజకవర్గం శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, మాజీ మంత్రివర్యులు కె.ఇ.ప్రభాకర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ పార్లమెంట్ సభ్యులు సంజీవకుమార్, డా.. కె. వి. సుబ్బారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ గార్లతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు పంచుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా హాజరైన ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు గారు 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని 76వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న రోజులలలో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, అందుకు ఆ భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు, నారా చంద్రబాబునాయుడు గారు 75 సంవత్సరాల కుటుంబంతో గడిపిన సమయం చాలా తక్కువని 22 సంవత్సరాల వయస్సులోనే వారు ప్రజాజీవితంలోకి అడుగుపెట్టారని, ఆయన యూనివర్సిటీ స్థాయిలోనే 2 వర్గాలుగా ఉన్న ఆనాటి పరిస్థితులలో బడుగు బలహీన వర్గాల పక్షాన అండగా నిలచి అనాటి నుంచి ఈనాటి వరకు కూడా వారు బడుగుల కోసం ఆహర్నిషలు కృషి వేస్తున్నారని, ప్రజాసంక్షేమం కోసం పరితపిస్తున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, తర్వాత విభజిత ఆంధ్రరాష్ట్రానికి ఎక్కువ కాలం సేవలు చేసిన మహానాయకులు చంద్రబాబునాయుడు ఎంతోమంది నిరుద్యోగ యువకుల కోసం తన జన్మదిన కానుకగా 16,345 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని, గతంలో 1995-1999 కాలంలో ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో 80 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ఆనాడు ఉపాధ్యాయ ఆంధ్రప్రదేశ్ అని క్యాతిని పొందారని గుర్తు చేశారు. గత 5 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా పని చేసిన వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఉద్యోగాల భర్తీకి బటన్ నొక్కుతున్నానని, ప్రతి జనవరిలో జాబ్ క్యాలండర్ విడుదల చేసి భర్తీ చేస్తానని ఉత్తరప్రగల్భాలు పలికి నిరుద్యోగ యువతను నట్టేట ముంచి వెళ్ళారని అయితే, చంద్రబాబునాయుడు గారు గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు పరుస్తూ మాట నిలబెట్టుకుంటున్నారని, ఇప్పటికే సామాజిక పెన్షన్లను పెంచారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశారు. అన్నాక్యాంటీన్లను ప్రారంభించారు. అమరావతి, పోలవరం నిర్మాణం కోసం ఆహర్ణిశలు పాటుపడుతున్నారని, విశాఖ జోన్, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పాటుపడుతున్నారని, కర్నూలు జిల్లాలోనే ఓర్వకల్లు మండలంను పారిశ్రామిక హబ్ చేసేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. సాంకేతికంగా నేటి యువతరం అడుగులు మందుకు వేస్తున్నారంటే దానికి కారణం నారా చంద్రబాబునాయుడు గారేనని, ఆనాడు తొలి సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సమయంలో 2020ని విజన్ నిర్ణయం చేసి అడుగడులు వేశారు. నేడు 2024లో 2047ను విజన్ గా ఎంచుకొని ప్రస్తుతం పేదరికం లేని ఆంధ్రరాష్ట్రమే ధ్యేయంగా పరిపాలనను కొనసాగిస్తూ 24 ద్వారా నిర్దేశకంగా సంకల్పం చేసుకొని ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు బడుగుబలహీన వర్గాల పార్టీగా ఆనాడు రూపకల్పన చేస్తే నేడు చంద్రబాబునాయుడు గారు వారి అడుగుజాడ ల్లో పయనిస్తూ అడుగుజాడ ల్లో పయనిస్తూ అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా పని చేయుచున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై.నాగేశ్వరరావుయాదవ్, నంద్యాల నాగేంద్ర, కె.ఇ. జగదీష్, పోతురాజు రవికుమార్, ధరూర్ జేమ్స్, షేక్ ముంతాజ్, చిట్టాని అరుణకుమారి, సంజీవ లక్ష్మి, మల్లిఖార్జున రెడ్డి, కె.ఇ. రుధఫణి గౌడ్, షేక్ వహీద్ హుస్సేన్, యస్. అబ్బాస్, సత్రం రామక్రిష్ణుడు, ఎల్లప్ప, స్వామిరెడ్డి, రామాంజనేయులు, వెంకటస్వామి, షేక్షా, జె. తిరుపాల్ బాబు, బాలవెంకటేశ్వర రెడ్డి, మల్లెల పుల్లారెడ్డి, రెడ్డిపోగు బజారన్న, మండా అఖిల్, నరసింహులు, విజయకుమార్, రాంబాబు, పరమేశ్వర రెడ్డి, పి.హనుమంతరావు చౌదరి, నంధి మధు, చంద్రకాంత్, పి.చిన్న మారెన్న, అశోక్ కుమార్, పుల్లయ్య, ఉమర్ భాష, బాబు రావు, కుంపటి క్రిష్ణ, మొదలగు వారితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఠాపురంలో దళితులు సాంఘిక బహిష్కరణ

## వ్యవసాయ పనులకు పిలవరాదని, టిఫిన్లు, పాలు ఇవ్వరాదని పెత్తందార్లు నిర్ణయం -విచారణ చేపట్టిన ఆర్డీవో, పోలీసులు

**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులు సాంఘిక బహిష్కరణకు గురయ్యారు. దళితులను వ్యవసాయ, వ్యవసాయేతర పనులకు పిలవరాదని, హోటల్స్ లో టిఫిన్, టీ, పాలు, కిరాణా ఇవ్వరాదని గ్రామంలో కొందరు పెత్తందార్లు నిర్ణయించారు. అలాగే దళితులు అగ్రవర్ణాల నివసించే చోట చేపలు విక్రయించడం తదితర పనులు నిలిపివేశారు. కోడి మాంసం అమ్మే ఎస్టీ కులానికి చెందిన వారిని కూడా ఎస్సి కులస్తులకు కోడి మాంసం విక్రయించరాదని ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలయినా తమపై ఇంకా వివక్షత కొనసాగడంపై గ్రామానికి చెందిన పలువురు దళితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఈ ఘటన జరగడంతో చర్చనీయాంశంగా మారింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

పిఠాపురం మండలంలోని మల్లంలో వెలిశెట్టి జల్లిబాబు ఇంటికి ఈ నెల 16 న గ్రామానికి చెందిన దళితుడు పల్లపు సురేష్ (37) కరెంటు పనిచేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు.అతనికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనిపై 17న గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దళితులంతా ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ ఇరు వర్గాల సమక్షంలో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించారు. ఈ నేపథ్యంలో దళితులు ఐక్యంగా ఉండడం, వారి హక్కుల కోసం నిలబడటం అగ్రవర్ణాలకు కంటగింపుగా మారింది. దళితులను ఇలాగే వదిలేస్తే వాళ్లు మరింత రెచ్చిపోతారని గత రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన కొందరు పెత్తందార్లు సమావేశం పెట్టుకుని



పెత్తందారులు తలుచుకుంటే ఏవిధంగా ఉంటుందో దళితులకు తెలియజేయాలని సాంఘిక బహిష్కరణ నిర్ణయం తీసుకున్నారు.

కొందరు పెద్దలు చేసిన నిర్ణయం మేరకు తమను పనిలోకి పిలవడం లేదని, అలాగే పాలు పోసే వ్యక్తులు, హోటల్స్ నిర్వాహకులు కూడా పాలు టిఫిన్ ఇచ్చేది లేదని ఈ సందర్భంగా దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్రవర్ణాల నివసించే ప్రాంతంలో చేపలు అమ్మకం వగైరా నిలిపివేయాలని హుకుం జారీ చేశారు.

### ఆర్డీవో విచారణ

సాంఘిక బహిష్కరణ అంశంపై గ్రామానికి చెందిన పలువురు దళితులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న కాకినాడ ఆర్టీవో ఎస్. మల్లిబాబు, పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్, ఎస్ఐ జాన్ బాషా దళిత కాలనీలో బాధితులను విచారించారు. ఈ సందర్భంగా పలువురు తాము ఎదుర్కొన్న వివక్షతను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా

కాల్దరి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామంలో గత ఐదు సంవత్సరాలు నుంచి చేపలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నానన్నారు. ఆదివారం గ్రామంలో యధావిధిగా చేపలు అమ్మేందుకు ప్రయత్నం చేయగా గ్రామానికి చెందిన బుర్ర రాంబాబు,మెడిది రాజారావు తన వద్ద ఎవరూ చేపలు కొనవద్దని చెప్పినట్లు వివరించారు.

కలగపూడి ఆమోష్ మాట్లాడుతూ రోజూ మాదిరిగానే ఆదివారం కూడా గ్రామంలోని బుర్రా నాని, బుర్రా మణిలకు చెందిన రెండు హోటళ్లలో టిఫిన్ కోసం వెళ్లగా మీకు విక్రయించమని బదులిచ్చారని అధికారులకు తెలిపారు.

ఆలపాటి చంద్రరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 5 గంటలకు ప్రాంతంలో టీ తాగేందుకు గ్రామంలోని మలిరెడ్డి రాంబాబు దుకాణం వద్దకు వెళుతుంటానని, ఆదివారం కూడా అదే మాదిరిగా టీ కొట్టుకు వెళ్ళగా మా పెద్దలు తెలిపారని ఈరోజు మీక టీ ఇవ్వమని చెప్పారన్నారు. కాల్దారి శ్రీను మాట్లాడుతూ

చల్లా వెంకటరమణ పాల కేంద్రం వద్దకు పాలు తీసుకునేందుకు వెళ్లగా ఈరోజు మీకు పాలు ఇవ్వమని తెలిపారన్నారు. దళితులు చెప్పిన వివరాలను ఆర్డీవో నమోదు చేసుకున్నారు. అనంతరం గ్రామంలో సామరస్య వాతావరణం కలిగి ఉండాలని గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా ఇరు వర్గాలతో ఆయన చర్చలు జరిపారు. దళితుల సాంఘిక బహిష్కరణ చట్టవిరుద్ధమని, ఎవరైనా దళితుల పట్ల వివక్షత చూపితే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాంఘిక బహిష్కరణ ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుని శాంతియుత వాతావరణం నెలకొల్పేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ఆయన విద్యుత్ షాక్ కు గురై మరణించిన బాధితుని కుటుంబాన్ని పరామర్శించారు.

### సాంఘిక బహిష్కరణ సరికాదు

పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులపై గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు సాంఘిక బహిష్కరణ చేయడం సరికాదని అటువంటి వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. సురేష్ కుమార్, కె.సింహాచలం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళితుల ఐక్యతను చూసి ఓర్వలేక అగ్రకుల, భూస్వామ్య మనస్తత్వంతో గ్రామంలో పెత్తందారులు దళితులపై ఇటువంటి వివక్షతను చూపుతున్నారన్నారు. అగ్రవర్ణాల నుండి, గ్రామంలో పెత్తందారుల నుండి దళితులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. కాకినాడ జిల్లా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఎస్సీ కాలనీలో పర్యటించాలని వారు డిమాండ్ చేసారు. దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన అగ్ర కుల పెత్తందారులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. కుల వివక్ష పాటించడం, సాంఘిక బహిష్కరణకు గురి చేయడం తీవ్రమైన నేరాలుగా పరిగణించాలన్నారు.గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

# మెగా డీఎస్సీ ప్రకటనపై ఆప్టా హర్షం

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్లోని విద్యాశాఖ మరియు నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ ప్రకటన పై ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు హర్షం వ్యక్తం చేస్తూ గౌరవ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలియచేశారు.రాష్ట్ర విద్యాశాఖలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఖాళీలు భర్తీ చేయకుండా నిరుద్యోగులకు నిరాశ పరచి మరియు విద్యాశాఖను నిస్తేజంగా, నిర్వీర్యపరచిన పాలన విధానాన్ని మారుస్తూ, ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మెగా డీఎస్సీ ప్రకటనను ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా అందు కొరకు నిరంతర కృషి చేసిన మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారికి మరియు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ గారికి మరియు విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామారావు అందుకు సహకరించిన విద్యాశాఖ అధికారులు అందరికీ ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగ ఉపాధ్యాయ బృందం తరపున మరియు ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ పక్షాన పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని , ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం వారు డీఎస్సీ విజయవంతంగా నిర్వహించ గలరు అని ఆశిస్తూ ఉన్నామని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షులు ఎ జి ఎస్ గణపతి రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మహాడి మరియు రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ నారాయణ రావు ఒక సంయుక్త పత్రిక ప్రకటన లో తెలియజేశారు.








# జిల్లాలో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి...

## స్కూలు పిల్లలకు అగ్ని ప్రమాదాల గురించి, 101 ఫోన్ నెంబర్ గురించి అవగాహన కల్పించాలి...పరిశ్రమలు, వాణిజ్య , ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి .భరత్...

## అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి... జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్)**

ముఖ్యమైన ప్రదేశాల లో అగ్ని ప్రమాదాల నివారణ గురించి పూర్తి అవగాహన కల్పించాలి అని పరిశ్రమలు, వాణిజ్య , ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి .భరత్ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అధికారులను కోరారు. ఆదివారం ఉదయం కర్నూలు ఏ- క్యాంపు అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ జనసంద్రంతో ఉండే అపార్ట్మెంట్లు , సినిమా హాల ,ఆసుపత్రులు , షాపింగ్ కాంప్లెక్స్ లు , పాఠశాలలు, పరిశ్రమలు, పెట్రోల్ పంపులు మొదలగు ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా మరియు జరిగితే ఆస్తి , ప్రాణ నష్టాలు జరగకుండా తీసుకొనవలసిన చర్యలు అక్కడ ఉన్నవారికి విపులంగా తెలియజేయాలని అగ్నిమాపక అధికారులను కోరారు. అన్ని పాఠశాలల విద్యార్థులకు చిన్నప్పటినుండే అగ్ని ప్రమాదాల సమయంలో చేయవలసిన ఫోన్ నెంబర్ 101 గురించి అవగాహన కల్పించాలని కోరారు.

అభివృద్ధి చెందిన దేశమైన సింగపూర్ నగరంలో కూడా అగ్ని ప్రమాదాలు జరగటం మరియు మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కుమారుడు అందులో ఉండి చిన్న ఆరోగ్య సమస్యతో క్షేమంగా బయట పడటం మనం గమనించాం. అలాగే రాయలసీమలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు మా ఫ్యాక్టరీల లో జరుగుతూ ఉంటాయి. కానీ ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా మా సిబ్బందికి అన్ని విధాల శిక్షణ , అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

అగ్నిమాపక కార్యాలయాలకు అవసరమైన పరికరాలు , సదుపాయాలు నా దృష్టికి తీసుకొని వస్తే వాటి కొరకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఆ మేరకు వసతులు కల్పించడానికి మంత్రిగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మంత్రి, జాయింట్ కలెక్టర్ అగ్ని ప్రమాద నియంత్రణలకు వాడే పరికరాలను సందర్శించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. వారు చేసిన ఆయిల్ ఫైర్ , గ్యాస్ సిలిండర్ ఫైర్ , రెస్క్యూ ఆపరేషన్ , వివిధ వాటర్ గన్స్ విన్యాసాలను తిలకించి వారిని అభినందించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సిబ్బందికి జరిగిన 5 పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మాట్లాడుతూ అగ్నిమాపక దళం ప్రాధాన్యత చాలా ముఖ్యమైనదని అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు వచ్చినప్పుడు వీరు ముందుండి మన ప్రాణాలు, ఆస్తులు కాపాడుతారని తెలిపారు. వీరి



సేవలు వెలకట్టలేనివని తెలిపారు.

జోన్ - 4 రీజనల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...1944 సంవత్సరం బాంబే డాక్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాదాన్ని పురస్కరించుకొని 1966 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అగ్ని ప్రమాద నివారణ వారోత్సవాలు జరపాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. కావున అన్ని ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడం గురించి తెలపడం జరుగుతూ ఉంటుందని తెలియజేశారు.

డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదము జరిగినప్పుడు దానికి కారణమైన ఒక్కొక్క అంశాన్ని నివారించుకుంటూ ప్రమాద తీవ్రతను అరికట్టాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం అనుపమ మాట్లాడుతూ దేశ సరిహద్దులో దేశాన్ని సైనికులు ఏ విధంగా కాపాడుతారో అగ్నిమాపక దళం కూడా మన ప్రాణాలు, ఆస్తులను కాపాడుతారని తెలిపారు.

జిల్లా ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహ తను గానం చేసిన ఫోన్ నంబర్ 101 పాటను పాడి ఆహుతూలను అలరించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల లో మంత్రి టి. జి .భరత్**

చివరగా మంత్రి మాట్లాడుతూ ఈ రోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినము. ఈ సందర్భంగా ఆయనకు ఈ వేదిక ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను అన్నారు. ముఖ్యమంత్రి విజనరీ లీడర్ , ఆయన దగ్గర మంత్రిగా పనిచేయడం వలన చాలా విషయాలు తెలుసుకున్నానని తెలిపారు. విజన్ 2020 తో జరిగిన హైదరాబాద్ అభివృద్ధి అందరికీ తెలిసినదే అని తెలిపారు. ఆయన విజన్ 2047 తో ఇపుడు మన రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తూ కేక్ ను కట్ చేసి అక్కడ ఉన్న వారికి తినిపించారు.





ఈ సమావేశంలో రీజనల్ ఫైర్ ఆఫీసర్ జోన్-4 భూపాల్ రెడ్డి, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహ, జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి అనుపమ, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, జిల్లా కోపరేటివ్ అధికారి రామాంజనేయులు, కార్పొరేటర్లు పద్మలత రెడ్డి ,పరమేశ్వర్, కాలనీ వాసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును చూసి ఎంతో నేర్చుకోవాలి : రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## ..చంద్రబాబు బర్త్ డే సందర్భంగా రక్తదానం చేసిన మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును చూసి తాను ఎంతో నేర్చుకోవాల్సి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. సీఎం చంద్రబాబు బర్త్ డే సందర్భంగా కర్నూల్లోని అక్షయ బ్లడ్ బ్యాంకులో మంత్రి టి.జి భరత్ రక్తదానం చేశారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులందరూ కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు బర్త్ డే సందర్భంగా బ్లడ్ డొనేట్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. తాను ఆయన మంత్రివర్గంలో ఉంటూ పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై ఆయన ఆలోచన విధానం ఎంతో గొప్పదన్నారు. కంటిన్యూగా చంద్రబాబునాయుడు



ముఖ్యమంత్రిగా ఉండుంటే ఆంధ్రప్రదేశ్.. దుబాయ్, సింగపూర్ మాదిరిగా అభివృద్ధి చెంది ఉండేదన్నారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎనిమిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు కేవలం సీఎం చంద్రబాబు బ్రాండ్ తోనే రాష్ట్రానికి వచ్చాయని మంత్రి చెప్పారు. ఇక సాక్షి పేపర్లో తమపై ఇష్టానుసారంగా వార్తలు రాస్తున్నారని.. ఇలాంటి రాతలను రాస్తే తాను చూస్తూ ఊరుకోనని, క్రిమినల్ డిఫమేషన్ కేసు వేస్తానని మంత్రి అన్నారు. తనకు కోర్టులపై పూర్తి నమ్మకం ఉందన్నారు.



కార్యక్రమంలో మంత్రితో పాటు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పలువురు నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్, హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు ఆకెపోగు ప్రభాకర్, సోమిశెట్టి నవీన్, కార్పొరేటర్లు కురువ పరమేష్, క్లైప పద్మలతా రెడ్డి, సీనియర్ నాయకులు రామాంజనేయులు, గున్నామార్క్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీఖాన్ ఆధ్వర్యంలో

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు 48వ వార్డు పరిధిలోని టీడీపీ జెండా సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బారీ కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భగవంతుడు చంద్రబాబుకు ఆయురారోగ్యాలు అందించి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే శక్తిని ఇవ్వాలని నేతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో 48వ వార్డు ఇంచార్జి %ద% స్టేట్ హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీఖాన్, కర్నూల్ పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు దేవ, బూత్ ఇంచార్జిలు, అభిమానులు పాల్గొన్నారు.



# డీఎస్సీ నోటిఫికేషన్ ను స్వాగతిస్తున్నాం

## అప్రెంటిస్ విధానంపై స్పష్టత ఇవ్వాలి - డీఎస్సీ పరీక్షను ఆఫ్ లైన్ ఒకేరోజు నిర్వహించాలి నోటిఫికేషన్ కి పరీక్షకి 90 రోజుల గడువు ఉండాలి -ఏఐవైఎఫ్




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా ఏఐవైఎఫ్ నిరుద్యోగుల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 16 347 పోస్టులకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడానికి అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ గా స్వాగతిస్తున్నాం అని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు

ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత డిఎస్సి నోటిఫికేషన్ పైన తొలి సంతకం చేసి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులత కలిసి ఏఐవైఎఫ్ పోరాట ఫలితంగా ఈరోజు డీఎస్సీ నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన పట్ల వర్షం వ్యక్తం చేస్తూనే డీఎస్సీ నోటిఫికేషన్ డీఎస్సీ పరీక్షకి 90 రోజుల గడువు ఉండాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి నోటిఫికేషన్ అప్పుడు కొత్తగా అప్రెంటిస్ విధానాన్ని తీసుకురావడం జరిగిందని కూటమి ప్రభుత్వం డిఎస్సి నోటిఫికేషన్ లో అప్రెంటిస్ గురించి స్పష్టత ఇవ్వలేదని కావున ఓటమి ప్రభుత్వం అప్రెంటిస్ విధానాన్ని తొలగిస్తున్నట్లు స్పష్టత ఇవ్వాలని ఆయన కోరాడు డీఎస్సీ పరీక్ష రాష్ట్రవ్యాప్తంగా ఆన్ లైన్ లో దాదాపు నెల జరుగుతుందని దీనివల్ల చాలామంది డీఎస్సీ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి డీఎస్సీ పరీక్ష జిల్లా యూనిట్ గా జరుగుతుంది కావున ఒక జిల్లా వారికి ఒకేరోజు పరీక్ష జరిగే విధంగా అది ఆఫ్ లైన్ లో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న, నగర నాయకులు చంటి, రవి, కాసిం, అఖిల్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమాన స్వచ్ఛంద సంస్థ ద్వారా 25 మంది విద్యార్థులకు

# స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20(రిపబ్లిక్ న్యూస్)**

విదేశాల్లో ఉంటూ సొంత ఊరికి సేవ చేయాలన్న ఆలోచన రావడం ఎంతో ఆదర్శనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఉస్మానియా కాలేజీ రోడ్డులో ఉన్న టి.జి వెంకటేష్ మైనారిటీ షాదిఖానాలో అమాన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఐ. ఫహాద్ ఏర్పాటుచేసిన స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమానికి మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 25 మంది బాగా చదివే పేద కుటుంబాలకు చెందిన ముస్లిం విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చెక్కులు అందించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ సొంతూరికి ఎంతో కొంత సేవ చేయాలన్న ఫహాద్ ఆలోచన ఎంతో గొప్పదన్నారు. సేవ చేసే వాళ్ళను ప్రోత్సహించాలని ఆయన కోరారు. కొందరు వైసిపి నాయకులు ప్రజలకు సేవ చేయరు.. చేసే వాళ్ళని చూసి తట్టుకోలేరని మంత్రి మండిపడ్డారు. ఈ కార్యక్రమం చేస్తున్న ఫహాద్ ఈ ప్రాంతంలో కట్టిన బ్యానర్లు వైసీపీ నేతలు చింపివేశారన్నారు. పిచ్చి పనులు చేస్తే చూస్తూ ఊరుకోవడానికి ఇది వైసిపి ప్రభుత్వం కాదన్నారు. కర్నూలును అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో తాను ముందుకు వెళుతున్నానని.. మంచి పనులు చేస్తున్న తన మనుషులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోనన్నారు. ఇక వక్ఫ్ బోర్డు బిల్లు గురించి లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి చెప్పారు. ముస్లింలను ఇబ్బంది



పెట్టే ఎలాంటి పనిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెయ్యబోరని అన్నారు. వైసీపీ నేతలకు పని లేక రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొట్టే పనులు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని, కర్నూలును అభివృద్ధి చేసుకునేందుకు ఎంతో కష్టపడుతున్నామని, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలు అన్ని ఆలోచించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్, స్టేట్ హజ్ కమిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ పరమేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి జహంగీర్ బాషా, సీనియర్ నాయకులు మెహబూబ్ ఖాన్, శేషు యాదవ్, మోహన్ రెడ్డి, హకీం, జనసేన నాయకులు పవన్, ఇతర నాయకులు, కార్యకర్తలు, టి.జి అభిమానులు పాల్గొన్నారుఅనంతరం అమాన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఫహాద్





మాట్లాడుతూ మంత్రి టి.జి భరత్ స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. 2016 సంవత్సరం నుండి ఏదోరకంగా సమాజానికి మంచి చేస్తూనే ఉన్నట్లు పేర్కొన్నారు. రేషన్ కిట్స్, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ పేదవారికి అండగా ఉంటున్నానని చెప్పారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన చెప్పారు. కర్నూలు అభివృద్ధి కోసం మంత్రి టి.జి భరత్ ఎంతో కష్టపడుతున్నట్లు ఫహాద్ చెప్పారు.

# దారేమో ఇలా...
# పయనించేదెలా..?

**- కొండాపూర్ - అంబారిపేట గ్రామాల మధ్య దారి దుస్థితి**
**- చూసి చూడనట్లు ఉంటున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు**







**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 20( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొండాపూర్- అంబారిపేట గ్రామాల మధ్య చెరువు కట్టపై దారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. దారికి ఇరువైపులా తుమ్మ చెట్ల పొదలు దట్టంగా పెరిగి దారికి అడ్డంగా ఒరిగాయి. దీంతో ఈ దారి గుండా కాలినడకన, ద్విచక్ర వాహనంపై పయనించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత 20 ఏళ్ల క్రితం కొండాపూర్ గ్రామస్తులంతా ఇదే దారి గుండా అంబారిపేట బస్ స్టాప్ వద్దకు చేరుకొని రవాణా సదుపాయాలను ఉపయోగించుకునేవారు. ప్రస్తుతం కొండాపూర్ కు రవాణా మార్గాల సౌకర్యం సమకూరడంతో, ఈ దారిపై ఇరు గ్రామాల వారెవరు దృష్టి సారించడం లేదు. కేవలం ద్విచక్ర వాహనదారులు, కాలి నడకన పయనించే వారు, పొలం పనులకు వెళ్లే రైతులు, మహిళా రైతు కూలీలు మాత్రమే ఈ దారిని ఉపయోగిస్తున్నారు. తుమ్మ చెట్లు గుంపులు గుంపులు పొదలుగా ఏర్పడడంతో, అడవి పందులు ఇక్కడే స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడంతో దారి గుండా పయనించే ద్విచక్ర వాహనాలకు అకస్మాత్తుగా పందులు ఎదురు వచ్చి తగలడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మహిళా కూలీలు ఈ దారి గుండా పొలం పనులకు వెళ్లడానికి బెంబేలెత్తి పోతున్నారు. కావున సంబంధిత అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ దారి పునరుద్ధరణ కోసం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి, దారికి మరమ్మత్తులు చేయించి దారిని పునరుద్ధరించాలని, అలాగే ఇదే దారిలో గుండోని మాటు నిర్మాణానికి శ్రద్ధ వహించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

**- ఎండపల్లి, వెల్గటూర్ మండలాల్లో జన్మదిన వేడుకలు జరిపిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎండపల్లి, వెల్గటూర్ మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఎండపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు అల్లే వెంకటేష్ యాదవ్, మారం జలంధర్ రెడ్డి, గాజుల మల్లేశం, మైలారపు సతీష్, పడిదం నారాయణ, ఉప్పు రాజయ్య, చుంచు మల్లేశం, వుష్కమల్ల పరంధాములు, మేరుగు జానీ, గాదెం భాస్కర్, ఏలేటి అనిల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **వెల్గటూర్ లో.....:** వెల్గటూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లూరి రామచందర్ గౌడ్ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, నాయకులు మూగల సత్యం, గుండ జగదీశ్వర్, రేణిగుంట శ్రీనివాస్, కూనమల్ల లింగయ్య, కొప్పుల సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి లో తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ ఉమ్మడి వెల్గటూర్ మండల శాఖ మాజీ అధ్యక్షుడు రాయించు సదాశివ్, తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భాషోపాధ్యాయులకు నియామక తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలి

**- ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20( రిపబ్లిక్ న్యూస్ )**
రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన జిల్లా కేంద్రంలో న్యూ అంబేద్కర్ భవన్ లో రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం. డి. అబ్దుల్లా అధ్యక్షతన నిర్వహించిన ప్రభుత్వానికి కృతజ్ఞతా సభ లో జగిత్యాల జిల్లా నుండి రాష్ట్ర శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, దండే రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లను నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి పి. అశోక్ ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేసారు. ఈ సందర్బంగా రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ 1/2005 యాక్ట్ రద్దు చేసి, భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ గానైనా సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాల ల్లో హిందీ సబ్జెక్టు ప్రవేశపెట్టి తెలుగు, హిందీ పండితులను నియమించాలని, మిగిలిన భాషాపండితులందరికి పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు. 60% పి.ఆర్.సి ని ప్రటించి, పెండింగ్ డి.ఎ. లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి క్రాంతి కృష్ణ, రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జమీల్, రమణాచారీ, ఘనపురం దేవేందర్, గంట్యాల ప్రసాద్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ యువకులు చైతన్యం కావాలి

**- యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బినవేని ముఖేష్ యాదవ్**
**- కోరుట్ల మండల యువత అధ్యక్షుడికి సన్మానం**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావుపేట గ్రామం లో శ్రీకృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో యాదవ యువ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బినవేని ముఖేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవ యువకులు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో చైతన్యవంతులై అభివృద్ధి దిశగా పయనించాలని సూచించారు. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం కోరుట్ల మండల అధ్యక్షుడు గా ఇటీవలే నియామకమైన బినవేని రంజిత్ యాదవ్ ను మోహన్ రావు పేట శ్రీకృష్ణ యాదవ యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేష్ యాదవ్, నాయకులు బీనవేని రాజు యాదవ్, ఆసరి మహేష్, బండ గంగరాజ%శీ% యాదవ్, రాకేష్ యాదవ్, రమేష్ యాదవ్, భూమయ్య యాదవ్, బినవేని రాజేందర్ యాదవ్, జెలపల్లి మల్లేశం యాదవ్,బి.నవీన్, రాజమల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడులు

**- పోలీసుల అదుపులో ఐదుగురు నిందితులు**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు పగడ్బందీగా నిఘాతో మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 5 గురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17,060/- నగదు,5 మొబైల్స్ స్వాధీనం చేసుకొన్నట్లు సమాచారం. పేకాట ఆడిన, పేకాట స్థావరాలను నిర్వహించిన, పేకాట రాయుళ్లకు సహకరించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ధర్మారం మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మ దిన వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ గారి జీవితం తెరిచిన పుస్తకం అని కొప్పుల ఈశ్వర్ గారు పేదల పక్షాన పోరాడిన వ్యక్తి అని, సింగరేణి కార్మికునీగా తన యొక్క జీవితాన్ని ప్రారంభించిన కొప్పుల ఈశ్వర్ గారు తెలంగాణ రాష్ట్ర కోసం కేసీఆర్ గారు ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీలో చేరి కెసిఆర్ గారి అడుగుజాడల్లో నడుచుకుంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు తన యొక్క ఎమ్మెల్యే పదవిని కూడా త్యాగం చేసి మళ్లీ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన చరిత్ర కొప్పుల ఈశ్వర్ గారికే దక్కుతుందని నాయకులు తెలిపారు,కెసిఆర్ గారి మంత్రివర్గంలో సంక్షేమ శాఖ మంత్రిగా బంగారు తెలంగాణ దిశగా తను పనిచేశారని, ధర్మపురి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని కొనియాడారు ధర్మారం మండలం టిఆర్ఎస్ పార్టీ పక్షాన కొప్పుల ఈశ్వర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రంలో ప్యాక్స్ చైర్మన్ ముత్యల బలరాంరెడ్డి పార్టీ అధ్యక్షుడు రాసురి శ్రీధర్ పూస్కురి రామారావు బుచ్చిరెడ్డి ఎండి రఫీ అవుల లత పాకాల రాజన్న ఆవుల శ్రీనివాస్ వేణు కాంపెల్లి చంద్రశేఖర్ నాడెం శ్రీనివాస్ దేవి రాజేందర్ నళినీకాంత్ కొత్త మోహన్ గౌరీ ఎల్లయ్య ఎగ్గేల స్వామి పాక వెంకటేశం కూరపాటి శ్రీనివాస్ కాంపెల్లి అపర్ణ తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి జిల్లా / ధర్మారం ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని ధూళికట్ట, ముప్పిరితోట, రాములపల్లి, ర్యాకేల్ దేవుపల్లి మరియు ఎలిగేడు గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని సమాజంలో రైతులకు కూడా గౌరవం పెరిగిందని అన్నారు.. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ధాన్యం ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేస్తున్నామని అన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు అవుతున్నాయని అన్నారు రైతు రుణమాఫీ , రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ వేణు గోపాల్ రావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి డైరెక్టర్ రమేష్ బాబు , నాయకులు సుధాకర్ రెడ్డి , సంతోష్ రావు , అమ్ముల రమేష్ , వెంకటేశ్వర్రావు , సత్యనారాయణ , వామన్ రావు, పర్శరాములు, పుల్ల రావు,దేవా రాజు,భూమేష్ రమేష్,బండ రమేష్ , అమ్ముల కుమార్ , సిఈఓ లు రవీందర్ రెడ్డి , విక్రమ్ , రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### వేంపెంట గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వజ్రోత్సవ జన్మదిన వేడుకలను
## ఘనంగా నిర్వహించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ



**పాములపాడు ఏప్రిల్-20 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వర్ రావు తరపున ఆమె తల్లి టేకూరి. రామసుబ్బమ్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వజ్రోత్సవ జన్మదిన వేడుకలు ఘనంగాజరిగాయి. ఈ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టేకూరి.రామ సుబ్బమ్మ నాయకులతో, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ ను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని,సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పేదల ఇంట్లో పెద్ద కొడుకు లాంటి వారు,ఆయన లాంటి విజనరీ వున్న గొప్ప వ్యక్తి మనకు ముఖ్యమంత్రి గా ఉంటడం మన రాష్ట్రం చేసుకున్న పెద్ద అదృష్టం అని,అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళ లాగా భావించి, ప్రజల భవిష్యత్తుకై నిరంతరం పాటు పడుతున్న గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా వుందని మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ ప్రజలకు కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ) ఆల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివ కుమార్,వేమా రెడ్డి, రత్నాకర్, యువరాజు, బోనాల భాస్కర్,జనసేన శేషు, జీవన్న, ఎస్.వేమారెడ్డి, గా%శీ%డ్ల భాస్కర్, మణిరాజ్,డీలర్ మధు, ప్రసాద్,శేషీ రెడ్డి,నాగేశ్వర నాయక్,రాజేష్, బోనపల్లె వినయ్,సుంకన్న,చిన్నస్వామి ఆచారి, గోవిందయ్య ఆచారి,సురేష్, ప్రసన్న,కిరణ్, జనసేన సంపత్, మున్నా, రామచంద్రుడు, అయ్యన్న,చిరంజీవి నాయక్,శరత్ నాయక్, బాల చెన్నయ్య, చిన్న హుస్సేనయ్య, జయన్న, చిట్టి బాబు,వెంకటేశ్వర్లు, వెంకట రమణ,చిన్న సుబ్బయ్య,దార కిరణ్,ఆంథోనీ, నారాయణ,మల్లేష్,నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# చాన్నాళ్ల తర్వాత పోస్ట్ పెట్టిన మహేశ్



హీరో మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. కొన్నిరోజుల క్రితం ఒడిశాలో షూటింగ్ పూర్తి చేసుకుని వచ్చాడు. ఆ వెంటనే తన కుటుంబంతో కలిసి ఇటలీ ట్రిప్ వేశాడు. తాజాగా తిరిగి హైదరాబాద్ వచ్చేశాడు. ఈ క్రమంలోనే తల్లి గురించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. మహేశ్ బాబుకు తల్లి ఇందిరా దేవి అంటే ఎంతిష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ 2022లో ఆమె చనిపోవడం మాత్రం మహేశ్ కి తీరనిలోటు అని చెప్పొచ్చు. తర్వాత సందర్భం వచ్చిన ప్రతిసారి ఆమెని గుర్తుచేసుకుంటూ ఉంటాడు. తాజాగా ఆదివారం (ఏప్రిల్ 20) ఆమె పుట్టినరోజు సందర్భంగా మహేశ్ బాబు లవ్లీ పోస్ట్ పెట్టాడు. మాటల్లో చెప్పలేనంతగా నిన్ను మిస్ అవుతున్నా అమ్మ.. హ్యాపీ బర్త్ డే అని అమ్మతో కలిసి ఉన్న ఓ ఫొటోని మహేశ్ బాబు పోస్ట్ చేశాడు. దీనికి అతడి అభిమానులు తెగ కామెంట్స్ పెడుతున్నారు. తల్లినే కాదు కుటుంబానికి మహేశ్ చాలా ప్రాధాన్యమిస్తాడు. అయితే షూటింగ్ లో ఉంటాడు. లేదంటే ఫ్యామిలీతో ఎక్కువ సమయం గడిపుతూ కనిపిస్తుంటాడు. అందుకే ఏడాదిలో రెండు మూడు సార్లు కూతురు సితార కొడుకు గౌతమ్, భార్య నమ్రతతో కలిసి మహేశ్ ట్రిప్స్ కి వెళ్తూనే ఉంటాడు. ఇక రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న సినిమా విషయానికొస్తే.. ?అడవుల బ్యాక్ డ్రాప్ లో జరిగే అడ్వెంచరస్ కథతో దీన్ని తీస్తున్నారు. మహేశ్ తోపాటు ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మే 31న గానీ లేదా అంతకుముందే మూవీ గురించి అనౌన్స్ మెంట్ ఉండొచ్చని తెలుస్తోంది.



# ఉపేంద్ర పోషించిన అలాంటి పాత్ర చేయాలని ఉంది

సంపూర్ణేశ్‌బాబు సంజోశ్ అన్నదమ్ములుగా నటించిన సినిమా 'సోదరా' ఆర్తి, ప్రాచి బన్సాల్ హీరోయిన్లు. మన్మోహన్ మేనంపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సంపూర్ణేశ్ బాబు, సంజోశ్ తాజాగా మీడియాతో మాట్లాడారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. "అన్నదమ్ముల అనుబంధాన్ని వెండితెరపై ఆవిష్కరించే చిత్రమిది. ఇది నా గత చిత్రాల తరహాలో ఉండదు. అన్నగా బాధ్యత కలిగిన పాత్రలో నటించాను. నా వ్యక్తిగత జీవితానికి ఈ సినిమా ఎంతో దగ్గరగా ఉంటుంది. ఈ పాత్రలో యాక్ట్ చేయడానికి మొదట కాస్త ఇబ్బందిపడ్డా. పాత్రలోనే జీవించాలనే కారణంతో ఈ సినిమా పూర్తయ్యే వరకూ ఇతర ప్రాజెక్ట్‌లు చేయలేదు. వినోదంతోపాటు అన్ని రకాల భావోద్వేగాలతో సాగే చిత్రమిది. 'హృదయ కాలేయం'లో ఉన్న కామెడీ మాత్రం ఉండదు. 'హృదయ కాలేయం' లాంటి సినిమాలు ఎందుకు చేయడం లేదని చాలా మంది అడుగుతున్నారు. అయితే ఆ స్థాయికు తగ్గ కథలు దొరకడం లేదు. ఈ మధ్య కథలు విన్నాను. కానీ పెద్దగా నచ్చలేదు. ఈ చిత్రాన్ని మించిన కామెడీ కథ దొరికితే చేస్తా. 'ఏ'లో ఉపేంద్ర పోషించిన లాంటి పాత్ర చేయాలని ఉంది" అని తెలిపారు. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని సంజోశ్ తెలిపారు. ఇలాంటి మంచి కథలో భాగం కావడం ఆనందంగా ఉందన్నారు.



# 'సూర్యాపేట్ జంక్షన్'రిలీజ్ డేట్ ఫిక్స్

ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్'. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 25న థియేటర్ లలో విడుదల కాబోతుంది. ప్రముఖ నటుడు అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించారు. గ్లోబల్ సినిమాస్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగు రాష్ట్రాలలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ...ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్ కు డిజిటల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా రిలీజైన "మ్యాచింగ్.. మ్యాచింగ్" సాంగ్ తో పాటు టీజర్ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా చాలా సహజంగానే ఉంటాయి. ఈ నెల 25న రిలీజ్ అయ్యే ఈ సినిమాను థియేటర్ లలో చూసి మీరందరూ మమ్మల్ని అదరిస్తారని ఆశిస్తున్నాను." అని అన్నారు. ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ... "మా సూర్యాపేట్ జంక్షన్ మూవీ ఈ నెల 25న ఆంధ్రా, తెలంగాణాలలో గ్లోబల్ సినిమా డిస్ట్రిబ్యూషన్ లో విడుదల కావడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా సునీల్ గారికి, రాంమోహన్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సూర్యాపేట్ జంక్షన్ సినిమాని థియేటర్ లలో ప్రతి ఒక్కరూ చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని అన్నారు.



# నేను కమెడియన్ కాదు.. ఆ సినిమా చేసి తప్పు సిగరెట్లు అందుకే మానేశా!

ప్రియదర్శి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన తొమ్మిదేళ్లలోనే తనకంటూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. మొదట్లో హీరో స్నేహితుడిగా చిన్నచిన్న పాత్రలు చేసుకుంటూ పోయిన అతడు ప్రస్తుతం కథానాయకుడిగా సినిమాలు చేస్తున్నాడు. కోర్ట్‌తో సంచలన విజయాన్ని సాధించిన ప్రియదర్శి సారంగపాణి జాతకంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఏప్రిల్ 25న విడుదల కానుంది.

ఎంజాయ్ చేస్తున్నానంతే..

ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ప్రియదర్శి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ప్రియదర్శి మాట్లాడుతూ.. నా తొమ్మిదేళ్ల ప్రయాణాన్ని చూసి నేను పూర్తిగా సంతృప్తి చెందలేదు. ఇంకా కూడా ఏదో చేయాలన్న తపన ఉంది. కాకపోతే ఈ జర్నీని ఎంజాయ్ చేస్తున్నాను. ఏమవ్వాలో తెలియదు కానీ ఎలా ఉండకూడదో మాత్రం బాగా తెలుసు.

నేను కమెడియన్ కాదు

అయితే నన్ను నేను కమెడియన్ అనుకోలేను. ఎందుకంటే సత్య, వెన్నెల కిశోర్‌లా కామెడీ చేయలేను. ఆ విషయం నాకు తెలుసు. నేను కమెడియన్ అవుతానని ఇండస్ట్రీలోకి రాలేదు. కోట శ్రీనివాసరావు, ప్రకాశ్‌రాజ్‌లను చూసి వీళ్లలా యాక్టింగ్ చేయాలనుకువాడిని. ఇన్నేళ్ల కెరీర్‌లో నేను తీసుకున్న మంచి నిర్ణయం కోర్ట్ సినిమా ఒప్పుకోవడమే! మిఠాయి సినిమా చేయడం చెత్త నిర్ణయంగా భావిస్తాను.

పొరపాట్ల నుంచే నేర్చుకోగలం

ఎందుకంటే ఈ సినిమాను నేను మనస్ఫూర్తిగా ఒప్పుకోలేదు. అటు దర్శకుడు కూడా పూర్తిగా మనసు పెట్టి తీయలేదు. సినిమాలు ఎలాంటివి చేయాలి? ఎలాంటివి చేయకూడదు? అన్న విషయం నేర్పించింది మిఠాయి సినిమానే.. ఇలాంటి పొరపాట్లు చేయడం వల్ల ఎంతో నేర్చుకోగలం. ఉదాహరణకు గతంలో నేను చాలా సిగరెట్లు తాగేవాడిని. దానివల్ల వచ్చే ఇబ్బందులు తెలుసుకున్నాను కాబట్టే మానేశాను అని ప్రియదర్శి చెప్పుకొచ్చాడు.

సినిమా

ప్రియదర్శి.. 2016లో వచ్చిన టెర్రర్ సినిమాతో వెండితెరపై రంగప్రవేశం చేశాడు. తొమ్మిదేళ్ల ప్రయాణంలో 50కు పైగా సినిమాలు చేశాడు. కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా తన ప్రయాణం కొనసాగిస్తున్నాడు. పెళ్లిచూపులు, బలగం, మల్లేశం, 35:చిన్న కథ కాదు, మంగళవారం, కోర్ట్ వంటి పలు హిట్ చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యాడు.




## అభిమాన స్టార్ నుంచి గిఫ్ట్ పొందిన మోహన్‌లాల్

తాను ఎంతగానో అభిమానించే వ్యక్తి, ఫుట్‌బాల్ క్రీడాకారుడు, అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సి నుంచి ప్రత్యేక కానుక పొందారు మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ మెస్సీ నుంచి అందుకున్న కానుకను చూపిస్తూ ఎక్స్ వేదికగా ఆయన తాజాగా పోస్ట్ పెట్టారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న క్షణం తన హృదయం ఆనందంతో నిండిందని ఆయన పేర్కొన్నారు. "జీవితంలోని కొన్ని క్షణాలు మాటల్లో చెప్పలేనివిగా అనిపిస్తాయి. అవి జీవితాంతం మనతోనే ఉంటాయి. అలాంటి మధుర క్షణాలనే ఈరోజు నేను ఆస్వాదిస్తున్నా. గిఫ్ట్ బాక్స్ తెరుస్తున్న సమయంలో మెస్సీ సంతకం చేసి ఉన్న జెర్సీ చూసి నా హృదయం ఒక్కసారిగా ఆశ్చర్యంతో నిండిపోయింది. అంతేకాదు, ఆ జెర్సీపై ఆయన స్వయంగా నా పేరు రాసి పంపారు. క్రీడాకారుడిగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఆయన్ని ఎంతగానో అభిమానించే నాలాంటి వ్యక్తికి ఇది చాలా ప్రత్యేకమనే చెప్పాలి. నా ఆప్త మిత్రులు రాజీవ్, రాజేశ్ లేకుండా ఇలాంటి అద్భుతమైన క్షణాలను నేను పొందేవాడిని కాదు. కాబట్టి వారిద్దరికీ ధన్యవాదాలు" అని మోహన్‌లాల్ తెలిపారు. ఈ కానుకను తాను జీవితాంతం పదిలపరచుకుంటానని చెప్పారు. సినిమాల విషయానికి వస్తే.. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించిన 'ఎల్ 2: ఎంపురాన్' గత నెలాఖరులో విడుదలైంది. స్టీఫెన్ గట్టుపల్లి పాత్రలో మోహన్‌లాల్ యాక్టింగ్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆయన 'తుడరుమ్' కోసం వర్క్ చేస్తున్నారు. ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.

# డాక్టర్ రవికృష్ణ ను సత్కరించిన గురు రాజా విద్యా సంస్థలు

## - కళలను మరింత ప్రోత్సహిస్తాం: డాక్టర్ రవి కృష్ణ



డాక్టర్ రవి కృష్ణ ను సత్కరిస్తున్న గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి తదితరులు

**నంద్యాల ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్) :**ఏప్రిల్ 16వ తేదీ, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి రోజున ప్రభుత్వం నిర్వహించే తెలుగు నాటక రంగ దినోత్సవంలో, విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష్ణను గురు రాజా విద్యాసంస్థల తరపున డైరెక్టర్లు మౌలాలి రెడ్డి,షేక్షావలి రెడ్డి శాలువా, పూలమాల,జ్ఞాపిక తో సత్కరించి అభినందించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తన దర్శకత్వంలో కళారాధన, గురురాజా స్కూల్ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాలలో వరుసగా ఏడు సంవత్సరాలు బాలల సాంఘిక నాటికల విభాగంలో రెండు బంగారు, రెండు వెండి, రెండు కాంస్య నంది అవార్డులు అందుకోవడం జరిగిందని, రాష్ట్రంలో ఇటువంటి ఘనత సాధించిన ఏకైక సంస్థ కళారాధన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్.మధుసూదన రెడ్డి, లయన్స్ క్లబ్ నాయకులు మనోహర్ రెడ్డి శివకుమార్ రెడ్డి, విద్యా సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**నంద్యాల ఏప్రిల్ 20( రిపబ్లిక్ న్యూస్) :**

12 వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ కార్యాలయం బాలాజీ కాంప్లెక్స్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు




ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , 12 వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారని కొనియాడారు. సంక్షోభాన్ని సైతం సంక్షేమంగా మార్చగల మేధావి చంద్రబాబు అని, సంపద సృష్టించడం కూడా చంద్రబాబుకే సాధ్యపడుతుందని నాయకులు తెలిపారు. ఏడు పదుల వయసులో కూడా కాలంతో పోటీపడి పని చేస్తూ నేటి తరం నాయకులకు చంద్రబాబు స్ఫూర్తి నింపుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నంద్యాలలో మంత్రి ఫరూక్ గారు నియోజకవర్గం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా , యోగ ఆనంద్ గురూజీ మరియు బనగానపల్లె ఆర్య వైశ్య ప్రముఖులు , పట్టణ అధ్యక్షులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# రోహిణి ఆక్వా ఆర్గానిక్ సహజసిద్ధ వ్యవసాయ మందులతో ఆరోగ్యకర ఉత్పత్తులు

## -ఏరియా మేనేజర్ రంగస్వామి

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

రోహిణి ఆక్వా ఆర్గానిక్ సహజసిద్ధ వ్యవసాయ మందులతో వ్యవసాయ రంగంలో ఆరోగ్యకర ఉత్పత్తులు పెంపుదల ఉంటుందని రోహిణి ఆక్వా ఆర్గానిక్ కంపెనీ ఏరియా మేనేజర్ రంగస్వామి తెలిపారు. ఈమేరకు ఆయన స్థానిక బస్టాండ్సమీపంలో నూతనంగా రోహిణి ఆక్వా ఆర్గానిక్ సహజసిద్ధ వ్యవసాయ మందుల దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. రోహిణి ఆక్వా ఆర్గానిక్ సహజసిద్ధ వ్యవసాయ మందులతో మనం మన భూసారాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తు తరాలకు మంచి దిగుబడులను ఇచ్చే భూమిని కూడా మనం




అందించగలమన్నారు. ఈ పెస్టిసైడ్స్, గడ్డిమందులు తదితర వాటి వాడకం వల్ల ప్రస్తుతానికి మాత్రమే అవి ఉత్పత్తులను అందించగలవని, తరువాత ఆ భూమిని అవి విచ్ఛిన్నం చేసే ప్రమాదముందని, అంటే ఈ పెస్టిసైడ్స్ వాడకం వల్ల భవిష్యత్తులో పంటలు పండకపోయే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. ఈ బయో కెమికల్స్ వాడకం వల్ల మనకు పంటకు ఉపయోగపడే మంచి కీటకాలు కూడా కనుమరుగయ్యే ప్రమాదముందని ఆయన తెలిపారు. అందుకే ఈ ఆర్గానిక్ ఉత్పత్తులకు వాడితే ప్రస్తుత పంటకు అనుకూలమైన జీవ రసాయన చర్యలకు కూడా ఎక్కువకాలం ఉండేలా ఈ మందులు తయారు చేసుకుంటాయన్నారు. ఈ మందులు వాడిన పంటల ఉత్పత్తులకు కూడా ఎక్కువ ధరలతో మన్నిక గల ఉత్పత్తులలాగా డిమాండ్ ఉంటాయని ఆయన తెలిపారు. అందుకే ప్రతి ఒక్క రైతు ఆర్గానిక్ సహజసిద్ధ వ్యవసాయ మందులను వాడి తమ భవిష్యత్తు తరాలకు మంచి సందేశాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కంపెనీ ఎంప్లాయిస్ తదితరుల పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా లాడ్జిల తనిఖీలు





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ లలో పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లాడ్జిలలో బస చేసిన వారి వివరాలు రిజిస్టర్ ఆధారంగా పోలీస్ అధికారులు ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లాడ్జిల పరిసరాలు తప్పనిసరిగా కనిపించేలా వాటి యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. లాడ్జిలకు వచ్చేవారి వివరాలు ప్రభుత్వ ఆధారిత ధ్రువపత్రాల ఆధారంగా సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలి. లాడ్జిలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అనుమానం ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలి. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా యజమానులు తగు చర్యలు తీసుకోవాలని లాడ్జి నిర్వాహకులకు పోలీస్ అధికారులు తెలియజేశారు. ఈ తనిఖీలలో అనుమానం ఉన్న వారి వ్యక్తుల వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు క్షుణ్ణంగా వారిని విచారించడం జరిగింది.

# జేఈఈ మెయిన్స్ లో న్యూక్లియస్ కళాశాల అద్భుతమైన ఫలితాలు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించిన న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం.

**నంద్యాల, ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::**

శనివారం NTA ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో నంద్యాలలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న అనీషా తబస్సుమ్ అత్యధికంగా 99.37 పర్సంటైల్ సాధించింది అని, అదేవిధంగా మరో 7 మంది విద్యార్థులు 90కి పైగా పర్సంటైల్ సాధించారని తెలిపారు. లిఖిత్ 97.62, పర్సంటైల్, స్నేహలతా రెడ్డి 95.03 పర్సంటైల్, సాయి కిరణ్ రెడ్డి 94 పర్సంటైల్, కార్తిక 93.52పర్సంటైల్, జి మనోజ్ కుమార్ 92.69 పర్సంటైల్, తస్నీమ్ 91.87 పర్సంటైల్, పద్మ మీనాక్షి 91.61 పర్సంటైల్ సాధించారని తెలిపారు. వీరిలో కార్తిక 24, S. లికిత్ 1010, K.సంతోష్ 8740, ఆల్ ఇండియా క్యాటగిరీ ర్యాంకులు సాధించినట్లు







ప్రకటించారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. న్యూ క్లియస్ కళాశాల నుంచి మొత్తం మీద 23 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ రాయడానికి అర్హత సాధించారని, ఈ విద్యార్థులందరూ అడ్వాన్స్ పరీక్ష రాయడానికి కళాశాలలో సిద్ధమవుతున్నట్టు తెలిపారు. నంద్యాల ప్రాంత ప్రజలకు సమీపంలో జేఈఈ, NEET, మరియు సీ. ఏ. సంబంధిత నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆదరించి, సహకరిస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, వివిధ పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, తమ కళాశాల అధ్యాపకులకు న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలి

## రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి కదిలికలపై నిరంతరం నిఘా

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు






**నంద్యాల క్రైం, ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం రౌడీషీటర్లు నేరచరిత్ర కలవారికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# నిరుపేదలకు ఆధునిక వైద్యం అందించాల్లన్నదే లక్ష్యం.

## - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన.

## నిరుపేదలకు ఆధునిక వైద్యం అందించాల్లన్నదే లక్ష్యం: నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి



**నంద్యాల, ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::**

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కొణిదేల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించచారు.

చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా వైద్య శిబిరం వద్దనే టీడీపీ నాయకులు, బైరెడ్డి అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు చెప్పారు.

ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో హైదరాబాద్ కు చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులు డాక్టర్ సోమేశ్వరరెడ్డి, డాక్టర్. కె ఎస్ సోమేశ్వరరావు, డాక్టర్



జితేందర్ జైన్, డాక్టర్. బి. అనుషా, డాక్టర్. మల్లికార్జున, డాక్టర్. జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ బైరెడ్డి శబరి, డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు రోగులకు వైద్య సేవలు అందించారు. రక్తం, గళ్ళ, బి పి, షుగర్ తదితర పరీక్షలు కూడా ఉచితంగా అందించారు. కొనిదేల, నాగటూరు, బిజినేముల, నెహ్రూ నగర్, ఎల్లాల, వనములపాడు, లక్ష్మాపురం, పగిడ్యాల, పాత, కొత్త ముచ్చుమర్రి గ్రామాల నుంచి వందల సంఖ్యలో రోగులు ఎంపీ శబరి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంకు వచ్చారు. వైద్య శిబిరంకు వచ్చిన పేద రోగులకుకు పరీక్షలు, ఉచితంగా అవసరమైన మందులు, భోజన వసతులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి లు కల్పించారు. కర్నూలు సుశీల నేత్రాలయం వైద్య బృందం, చిన్న పిల్లల వైద్య బృందాలు రోగులకు వైద్య సేవలు





అందించారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజలందరి దీవెనలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉండాలని, మంచి పాలన అందించేందుకు సీఎం కు మనోభలం, ధైర్యం ప్రజలు ఇవ్వాలని ఆమె కోరారు.

# స్టీఫెన్ హ్యాకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**కర్నూలు ప్రతినిధి**

**ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో స్టీఫెన్ హ్యాకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎల్లప్ప కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎల్లప్ప మాట్లాడుతూ చంద్రబాబు నాయుడికి ఆంధ్రప్రదేశ్ లోనే కాక ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి లో రెండో స్థానంలో ఉంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో ఎల్లప్ప, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, ముస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఐదుగురు మృత్యువాత

## ప్రకాశం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో ఘటనలు

ఎమ్మిగనూరు**ఏప్రిల్ 20, రిపబ్లిక్ న్యూస్ ::**

రాష్ట్రంలో పిడుగుపాటుకు ఒకేరోజు ఐదుగురు చనిపోగా.. మరొకరు గాయపడ్డారు. ప్రకాశం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో ఆదివారం జరిగిన ఈ ఘటనలు ఆయా కుటుంబాల్లో తీరని విషా దాన్ని నింపాయి. ప్రకాశం జిల్లా బేస్తవారపేట మండలం పెద్ద ఓబినేనిపల్లిలోని ఎస్సీ కాలనీకి చెందిన సన్నీ (17), ఆకాశ్ (18) ఆదివారం సాయంత్రం స్నేహితులతో కలిసి గ్రామ సమీపం లోని పొలాల్లో క్రికెట్ ఆడుతున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దాంతో వారు స్నేహితులతో కలిసి సమీపంలోని వేప చెట్ల కెందకు వెళ్లారు. గొర్రెలు మేపుకొంటూ వచ్చిన తర్లుపాడు మండలం ఉమ్మారెడ్డి పల్లికి చెందిన గొర్రెలకాపరి నాగం తిరుపతయ్య కూడా ఆ చెట్ల కెందకే చేరారు. ఆ సమయంలో అక్కడ పిడుగు కపడటంతో సన్నీ, ఆకాశ్ అపస్మారక స్థితిలోకి వెళ్లారు. తిరుపతయ్య గాయపడ్డారు. సన్నీ, ఆకాశ్లను కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా.. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. కర్నూలు జిల్లాలోనూ పెద్దకడబూరు మండలం హనుమాపురానికి చెందిన ఈరన్న (28) ఎమ్మిగనూరు మండలం గుడేకల్ పరిధిలోని ఆలయానికి మొక్కు కోసం వెళ్లారు. ఆ సమయంలో ఆలయ సమీపంలో పిడుగుపడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే జిల్లా చిప్పగిరిలో ఉలిగమ్మ దేవా లయం వెనుక పశువుల పాక ఆవరణలో ఉన్న చెట్టు పై పిడుగు పడటంతో కొమ్మ విరిగిపడి విశ్రాంత రైల్వే ఉద్యోగి శివన్న (65) చనిపో యారు. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడు గ్రామానికి చెందిన యువరైతు దండు భాను ఓబులేశు(22) పెద్దము డియం మండలం చిన్నముడియంలో ఉన్న తన పొలానికి వెళ్లివస్తున్నారు. ఈ క్రమంలో ఆయనపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com